సంపుటం 12 సంచిక 176 రిజిస్టర్ నం. A 48 స్థాపితం 1923

గోలకొండపత్రిక

4-7-1959 హైదరాబాద్ శనివారం సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డిఎం.ఏ. 4 పేజీలు 7 నయాపైసలు

గోదావరి నది వరదలు

హైదరాబాద్, జులై 3: ఇక్కడికి చేరిన వార్తల్నిబట్టి గోదావరి నది నిన్నటినుండి పొంగుతున్నది. గంటకు 20 అంగుళాల చొప్పున నీటి మట్టం పెరుగుతున్నది. వరదల విషయమై అన్నివిధాల జాగ్రత్తలూ తీసుకోబడుతున్నవి. శ్రీరామ దేవాలయం వద్ద వైర్లెస్ రేడియోలింక్ నెలకొల్పబడింది. నిన్నటినుండి రాకపోకలన్నీ నిలిచిపోయినవి. జ్ఞాపాపి కొండలగుండా టెలిగ్రాఫిక్ లైన్లు రెండురోజులుగా చెడిపోయినవి.

బ్రహ్మపుత్రానదినీటిమట్టం పెరుగుదల

కరీంగంజ్, జులై 3

బ్రహ్మపుత్రానదివరదలకు కరీంగంజ్ సబ్‌డివిజన్‌లోని చాలభాగం మునిగిపోయింది. 14 వేల ఎకరాల పంట భూమి నాశనమయింది. గౌహతి ప్రాంతంలో వర్షాలు లేక వరదమట్టం తగ్గింది. బం ప్రదేశ వరదలు కూడా విస్తృతంగా ఉండటంవలన బస్తర్ జిల్లా ప్రత్యేకంగా ఉండిపోయింది. వరద బాధితులకు అధమం 35 వేల టన్నుల బియ్యాన్ని సరఫరా చేయాలని కేంద్రాన్ని రాష్ట్రప్రభుత్వం కోరింది. వరద బాధితుల అస్సాం గవర్నర్ నిధికి విరివిగా విరాళాలివ్వాలనే అస్సాం గవర్నర్ అభ్యర్థనను రాష్ట్రపతి డా॥ ప్రసాద్ బలపరిచారు.

కేరళలో నాల్గవసారి పోలీసు కాల్పులు: యిద్దరి దుర్మరణం

అనుకున్నదొకటి, ఐనది మరొకటి

కేరళ కమ్యూనిస్టు పరిపాలకుల పంథాలో విచిత్ర గతులను గూర్చి శ్రీ మెహతా

మద్రాసు, జులై 3

"కేరళ ప్రభుత్వం తనంతట తాను రాజీనామా ఇవ్వని పక్షంలో దాన్ని రద్దుపరచవలసిన బాధ్యత, ధర్మం గవర్నరుది. తర్వాత గవర్నరు ప్రతిపక్ష నాయకుని సలహాను తీసుకొని కొత్తగా ఎన్నికలు నిర్వహించేదుకు శాసనసభను రద్దుపరచవచ్చు" అని గతరాత్రి బహిరంగ సభలో ప్రసంగిస్తూ వి-ఎస్-పి- నాయకుడు శ్రీ ఆశోక మెహతా పునరుద్ఘాటించారు.

కేరళలో చూసినంత ఉద్ధృత ప్రజా ఉద్యమం తాను గత పదేళ్లలో ఎక్కడా చూడలేదని కేరళ ఉద్యమం తెనుక శాసనాని నివమతంగావని చేయడం లేదు తమ రాజకీయ స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాలన్న ప్రజల నిరంతరకాంక్ష ఉద్యమానికి బలంగా నిలిచిందని శ్రీ మెహతా పేర్కొన్నారు.

ప్రజల ప్రజాస్వామ్యమంటే ఎలాంటిదో అసలు భారతదేశంలో మొట్టమొదటగా అనుభవించినవారు కేరళ ప్రజలే. రాజ్యాంగం క్రింద రాష్ట్రాలకివ్వబడిన పరిమిత స్వాతంత్ర్యాన్ని కూడా కమ్యూనిస్టులు తమవినియోగ వద్దతిద్వారా ప్రజలకు స్వాతంత్ర్యమే ఉండదన్నంత భయపుట్టేటు పరిస్థితులు కల్పించారు. కావాలని కేరళ కమ్యూనిస్టులు ప్రజల్లోభద్రతా రాహిత్యస్థితిని కల్పించారు. కమ్యూనిస్టులు ప్రజల్ని సంతోషపెట్టి వారి సహకారాన్ని సంపాదించదలచలేదు. మెజార్టీ విషయంకూడా వారికక్కర లేదు. ఎలాగో ఒకలాగ తమ సంస్థను బలపరుచుకోవాలని కమ్యూనిస్టులు తాపత్రయ పడ్డారు. ప్రతిపక్షాలన్నీ ఏకమౌతాయని మాత్రం వారనుకోలేదు. ప్రతిపక్షాల్లోని విభేదాలు తమకు లాభిస్తాయనుకున్నారు. కానివారు తలచిందొకటి, దైవం చేసిందొకటి అయింది అని శ్రీ అశోకమెహతా తన ప్రసంగంలో వివరించారు.

ప్రత్యేక పోలీసుదళం

కేరళ ప్రభుత్వం ప్రత్యేక పోలీసు దళాన్ని రిక్రూట్ చేసింది. అందులో ఎందరు కమ్యూనిస్టులో వెల్లడయినప్పుడు చాలా చిత్రమని పించక పోదు. అసలు ఎన్ని పరిక్షమలకు ప్రభుత్వం అక్కడ ఋణాలిచ్చింది, ఎన్ని కొత్తపరిశ్రమలు ప్రారంభించింది, నిరుద్యోగ సమస్య ఎంతవరకు పరిష్కారం చేయగలిగింది వివరాలు బైటపడితే మరింత విచిత్రమనిపిస్తుంది కూడా. అందువల్ల కేరళ పరిపాలనను గురించి విచారణా సంఘాన్ని వేయడం చాల అవసరం అని శ్రీ మెహతా తిరిగి అభిప్రాయం వెల్లడించారు.

కేరళ ప్రజలు తమ స్వాతంత్ర్యాన్ని కాము లువద్రొక్కుకోడానికై సాగించిన ఉద్యమమే కేరళ ఉద్యమం అది గణనీయమయిన స్థాయిలో అహింసా ఉద్యమంగా నిర్వహింపబడింది అని శ్రీ మెహతా ప్రకటించారు.

కమ్యూనిస్టులు 1962 దాకా ఎన్నికల కోసం కేరళ ప్రజల్ని వేచి ఉండుమన జాలరనీ అలా అనడం భారత ప్రభుత్వానికి కూడా సబబు కాబోదని శ్రీ మెహతా అభిప్రాయం వెల్లడించారు. ఆయన తన ప్రసంగంలో భారత ప్రభుత్వ టిబెటు విధానం పట్ల అసంతృప్తి వెల్లడించారు కూడా. దలైలామాకు గౌరవ ప్రదమయిన శరణాగతి యిచ్చినంత మాత్రాన సమస్య పరిష్కారం కాదనీ దలైలామా ప్రభుత్వాన్ని గుర్తించడం లేదని ప్రకటించడం పట్ల ఆయన విమర్శించారు.

కర్నూలు - కడప కాల్వ క్రిందయీయేడులక్ష 40 వేల ఎకరాలు సాగుబడి

కర్నూలు, జులై 3

ఈయేడుపంటకాలంలోకర్నూలు-కడప కాల్వక్రింద లక్ష 40 వేలఎకరాలుసాగుకురాగలవు. ఈవ్యవసాయ సీజన్ నిమిత్తంసుంకేశుల ఆనకట్టనుండి కె. సి. కాలువకు జూన్ 30 నుండి నీరు లభించింది.

దిగువప్రాంతాలలో పంటకాలవల నిర్మాణం పూర్తిచేసేందుకై 1960 జనవరి నుండి జూన్‌వరకు కె. సి. కాలువను మూసివేయాలని పి. డబ్ల్యు. డి. తలపోస్తున్నది.

ఈ పంట కాల్వలుకూడా పూర్తైతే కె- సి- కెనాల్ క్రింద 3 లక్షల ఎకరాలు సాగౌతాయి.

కేరళ ఆహార సలహా సంఘం

ప్రతిపక్షాల ప్రతినిధుల గైర్ హాజర్

త్రివేండ్రం, జులై 3

ఈవేళ ఇక్కడజరిగిన రాష్ట్రాహార సలహాసంఘ సమావేశానికి ప్రతిపక్షాల ప్రతినిధులు హాజరు కాలేదు. కేరళ ఆహారమంత్రి కె.సి. జార్జి అధ్యక్షతనజరిగిన నేటి యీ సమావేశానికి కమ్యూనిస్టుప్రతినిధులు, అధికారులు మాత్రం హాజరయ్యారు.

రాష్ట్రానికి కావలసిఉన్న ఆహారధాన్యాల్ని గురించి యీ సమావేశంలో చర్చించారనీ అవసర సన్నయిలకై కేంద్రంతో సమాలోచించాలనీ అనుకున్నామని తరువాత శ్రీజార్జి పి.టి.ఐ-విలేఖరితో మాట్లాడుతూ తెలిపారు.

రాష్ట్రాహార సలహా సంఘంలో కమ్యూనిస్టు, కాంగ్రెసు, ప్రజాసోషలిస్టు, విప్లవవాద సోషలిస్టు పార్టీల ప్రతినిధులున్నారు.

స్కూలుకు అగ్ని సంస్కారం

క్విలన్‌నుండి చేరిన ఒక అధికార వార్తప్రకారం కుందాలా పోలీస్ స్టేషన్ అజామ్మయి ప్రాంతంలోజూన్ గలం పశ్చిమ లోయర్ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలకు గతరాత్రి ఎవరో అగ్నిసంస్కారం జరిపినట్లు తెలియవచ్చింది. ఈప్రదేశం క్విలన్‌కు 20 మైళ్ళ దూరంలోఉంది. స్కూలుకుగల తడికెలకప్పుఅంతాదగ్ధంకాగా రికార్డులు, కుర్చీలు, బెంచీలుమాత్రంచుట్టుప్రక్కల వారిచే బయటికి చేరవేయబడ్డాయి.

పి-ఎస్-పి ప్రత్యేకంగానే వ్యవహరిస్తుందట

సోషలిస్టు డెమోక్రాటిక్ పార్టీలో లీనంకాదని వివరణ

హైదరాబాద్, జులై 3

ఆంధ్ర ప్రదేశ్ పర్యటన సందర్భంగా అఖిలభారత పి. ఎస్-పి- ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రేంభాసిన్ జులై 10న యిక్కడికి వస్తున్నారు.

ఆంధ్ర ప్రదేశ్ పి-ఎస్-పి- ప్రత్యేక పక్షంగానే ఉంటుందనీ అది యిటీవల తీర్మానించిన [illegible]

మునిసిపల్ ఎన్నికల్ని ఏడాది వాయిదా వేయాలి

ప్రజాస్వామ్య వ్యవస్థకు తగినట్లుగా మునిసిపల్ అధ్యక్షులకు ఎక్కువ అధికారాలివ్వాలని కూడ ప్రభుత్వానికి మున్సిపల్ అధ్యక్షుల విజ్ఞప్తి

హైదరాబాద్, జులై 3

ఆంధ్ర మునిసిపల్ అధ్యక్షుల చాంబర్ సర్వసభ్య సమావేశం నిన్న, నేడు హైదరాబాద్‌లో జరిగింది. ప్రస్తుత ప్రజాస్వామ్య వ్యవస్థకు తగినట్లుగా మునిసిపల్ అధ్యక్షులకు ఎక్కువ అధికారాల నివ్వవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ చాంబర్ ఒక తీర్మానంచేసింది. పరిపాలన వికేంద్రీకరణ కార్యక్రమాన్ని త్వరితగతిని అమలుజరిపించాలని కూడా యీతీర్మానం ప్రభుత్వాన్ని కోరింది.

చాంబర్ అధ్యక్షుడు శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి, (ఎం.ఎల్-ఎ.) అధ్యక్షత వహించారు.

ఎన్నికల్ని వాయిదా వేయాలి

చాంబర్ మరో తీర్మానంలో ఆంధ్ర తెలంగాణ ప్రాంతాలలో మునిసిపల్ వ్యవస్థ ఏకీకరణకు ఉద్దేశించబడిన జిల్లా మునిసిపాలిటీల బిల్లు ఆమోదించబడే వరకూగాని ఒక సంవత్సర కాలంగాని మునిసిపల్ కౌన్సిళ్లకు ఎన్నికల్ని వాయిదా వేయాలని కూడ చాంబర్ మరో తీర్మానంలో ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసింది.

(మునిసిపల్ కౌన్సిళ్ళ పదవీకాలం జూన్ నెలలో పూర్తికాగా సెప్టెంబర్ 30 వరకూ పొడిగించబడింది.)

ప్రతిపాదిత మునిసిపాలిటీల బిల్లు కౌన్సిళ్ల గడువును ప్రస్తుత 8 సంవత్సరాలనుండి 5 సంవత్సరాలకు పొడిగించ సంకల్పించినది గాన ఆ బిల్లు ఆమోదించబడే ముందే మునిసిపల్ ఎన్నికలు జరిపితే ప్రస్తుత మునిసిపల్ కౌన్సిళ్లలో అధిక భాగం అందలి ప్రయోజనాల్ని పొందలేదని ఆ తీర్మానంలో పేర్కొనబడింది.

జిల్లా మునిసిపాలిటీల బిల్లుకు నియమించబడే సంయుక్త సెలక్టు కమిటీకి, ప్రభుత్వానికీ ఆ బిల్లుపై చాంబర్ అభిప్రాయాల్ని వివరించడానికై చాంబర్ ఒక ఉపసంఘాన్ని నియమించినది. అందులో చాంబర్ అధ్యక్షుడు, కార్యదర్శి శ్రీ కె. నరసింహారావు, కోశాధిపతి శ్రీ ముప్పన రామారావు, శాసనసభ, శాసన పరిషత్తు సభ్యులైన మునిసిపల్ అధ్యక్షులందరూ సభ్యులు.

కేంద్ర ప్రభుత్వంచే రుణసేకరణ

రెండు రోజులలో రు. 188 కోట్లు లభ్యం

బొంబాయి, జూలై 3

జూలై 1 న ప్రారంభమైన కేంద్ర ప్రభుత్వ రుణాలు రెండిటికి ప్రకటించబడిన రు. 175 కోట్లకంటె రు 8 కోట్లు ఎక్కువ రావడంతో నిన్ననే ముగించబడినవి.

కేంద్రప్రభుత్వం చేసిన రుణాల మొత్తం రు. 183. 84 కోట్లు అయినది. అందులో మారకాలు రు. 89. 88 కోట్లు పోను రుణాలుగా మిగిలేది రు. 94 కోట్లు ఉంటుంది

ఈరెండు రుణాలను భారత ప్రభుత్వం గతనెల 18 వతేదీన ప్రకటించినది. గత సంవత్సరం ప్రభుత్వం రు. 102 కోట్లు ఋణం చేసింది.

కాంగ్రెసు కమిటీల ఎన్నికల నిర్వహణ

జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ల నియామకం

హైదరాబాద్, జులై 3

ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు సంఘ ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ తరిమెల రామచంద్రారెడ్డి, (ఎం. ఎల్. ఏ.) మండల, జిల్లా, ప్రదేశ్ కాంగ్రెసు కమిటీల ఎన్నికల్ని నిర్వహించే నిమిత్తం ఎ. పి. పి. సి. తో సంప్రతించి యీక్రింది వారిని జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్లుగా నియమించారు:

1. సి. గోపాలమూర్తి [నల్లగొండ] 2. ఉడత సేని సత్యం [ఖమ్మం] 3. మీర్జా షహీద్ బైగ్ [మహబూబ్ నగర్], 4. రఘునాథ శాస్త్రి [కరీంనగరం], 5 మానిక్ రెడ్డి, [నిజామాబాద్], 6. వినాయకరావు (అదిలాబాద్) 7. మీర్జా షుకూర్ బేగ్ [వరంగల్] 8 శాశిశైనుద్ధి మూర్తి నారాయణ [కర్నూలు గోదావరి], 9 డా॥ ఎన్. ఎం. లక్ష్మీనరస్యయ్య [సికింద్రాబాద్], 10 దావర్ హుసేన్ [మెదక్], 11- బాలాలకృష్ణమూర్తి రావు(చిత్తూరు), 12 ముస్తఫాయార్ ఖాన్ (హైదరాబాద్ నగరం) 13- మల్లపురెడ్డి బైరాగి నాయుడు (శ్రీకాకుళం), 14- నల్లపరాజు తిరుపతిరాజు (పశ్చిమ గోదావరి) 15- ఎస్-చంగలాయశెట్టి [నెల్లూరు]. 16- ఉగ్ర నరసింహం [గుంటూరు]- 17- పి- హనుమంతప్ప (అనంతపురం), 18 ఎం- ఆర్- కృష్ణ, ఎం- పి- [హైదరాబాద్ జిల్లా], 19. మిన్నుల సూర్యనారాయణ మూర్తి [విశాఖపట్నం]- 20- ఎస్- టి- పి- ఎస్- వరదాచారి [కృష్ణా]. 21 - పి- బాలిరెడ్డి[కడప] 22- కోడి నరసింహం [కర్నూలు]-

రాష్ట్రపతి రాక ఆగస్టు మొదటి వారానికి వాయిదా

హైదరాబాద్, జులై 3

రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ హైదరాబాదుకు తన ఆగమనం తేదీని వాయిదావేసుకున్నారు.

సహారా ఎడారిలో అణుప్రయోగాలు

కూడదని ఫ్రాన్సు అధ్యక్షునికి ఘానా ప్రభుత్వ విజ్ఞప్తి

అక్రా, జూలై 3

సహారా ఎడారిలో అణుప్రయోగాల్ని జరపాలనే ప్రతిపాదనల్ని ఉపసంహరించుకోవాలని ఘానా ప్రభుత్వం ఫ్రాన్సు అధ్యక్షుడు డిగాలీని కోరింది.

నెహ్రూకు తెలుగు గ్రంథాల బహుకృతి

న్యూఢిల్లీ, జూలై 3

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ తెలుగుభాషా సమితి ప్రచురించిన తెలుగు, ఉర్దూ గ్రంథాల రెండు సెట్లను నిన్న ఆ రెండు సంస్థల అధ్యక్షులైన కేంద్ర రెవిన్యూ పౌరవ్యవహారాల మంత్రి శ్రీ బెజవాడ గోపాల రెడ్డి ప్రధాని నెహ్రూకు బహుకరించారు.

నెహ్రూ ఆ బహుమతి నందుకొని ఆ ప్రచురణలపట్ల సంతృప్తిని ప్రకటించారు. "హైదరాబాద్ కవులు" అనే ఉర్దూ పుస్తకంపట్ల చాల ఆసక్తిని కనబరిచారు.

హైదరాబాద్ సాహితీవేత్తలు, కవులు వ్రాసిన యీ గ్రంథాలు గతడిసెంబరులో ప్రచురించబడినవి. గత ఫిబ్రవరిలో ఒక ప్రత్యేక ఉత్సవంలో శ్రీ గోపాలరెడ్డి యిందొక సెట్‌ను అలిఘర్ ముస్లిం విశ్వ విద్యాలయానికి బహుకరించారు.

అస్సాం గవర్నర్‌కు తీవ్రమైన గుండెపోటు

షిల్లాంగ్, జులై 3

అస్సాం గవర్నర్ సయ్యద్ ఫజల్ అలీకి నేటిరాత్రి 7-30 గంటలకు తీవ్రమైన గుండెపోటు సంభవించినది ఆయన పరిస్థితి చాలా ఆందోళనకరంగా ఉంది.

గత కొద్ది మాసాలుగా ఆయన ఆరోగ్యం బాగాలేదు. కొద్దిరోజుల క్రితమే ఆసుపత్రి నుండి విడుదలయినారు.

నేడాయన ఆరోగ్యంగా కనిపించారు. కొంత ఆఫీసుపని కూడా చూశారు.

అస్సాం ముఖ్యమంత్రి బిమలా ప్రసాద్ చాలిహా తదితర మంత్రులు వర్నర్ ఉండే ప్రభుత్వ గృహంలోనే ఉన్నారు.

మునుపటి కార్యక్రమం ప్రకారం ప్రకారం ఆయన జులై 3వ వారానికి బాధ్యతల్ని యిక్కడ ఆరు వారాల పాటు మకాం చేయవలసి ఉంది.

మార్పు చేయబడిన కార్యక్రమం ప్రకారం రాష్ట్రపతి ఆగస్టు మొదటి వారంలో యిక్కడికిరాగలరు. స్వాతంత్ర్యదినోత్సవాలను ఆయననగరంలోనే జరుపుకొంటారు.

పిబెవ్ సమస్య పరిష్కార మార్గం

శ్రీమతి రామేశ్వరీ నెహ్రూ వివరణ

హైదరాబాదు, జులై 3

ఆఫ్రో-ఆసియన్ సమైక్యత భారతీయ సమితి అధ్యక్షురాలు శ్రీమతి రామేశ్వరీ నెహ్రూ నేడిక్కడథియోసాఫిక్ హాలులో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ విదేశీ ఔక్యంవలన గాక టిబెట్-చైనాల పరస్పర రాయబారాల ద్వారా టిబెట్ సమస్యను పరిష్కరించాలన్నారు.

'పంచశీల'పై సూత్రాలు జరిపిన ఐదో వార్షికోత్సవం సందర్భంలో జరిగిన యీబహిరంగసభకు అఖిలభారత శాంతి కౌన్సిల్ హైదరాబాద్ శాఖ అధ్యక్షుడు శ్రీ ఫజ్లార్ రహమాన్ అధ్యక్షత వహించారు.

ఈఅణు యుగంలో చైనా, భారత దేశాల మైత్రి అత్యవసరమని శ్రీమతి రామేశ్వరీ నెహ్రూఅన్నారు లేకుంటే శాంతి శక్తులుబలహీనపడగలవు. స్వార్థపరులు ఇండియాను తమవైపుకు తీసుకోవడానికి ఇండియా-చైనాలమధ్య చీలికలు పెరగాలని కోరుతున్నారు. టిబెట్ స్వతంత్ర రాజ్యమని ప్రధాని అనాలని వారిభావం ఇది చైనాఅంతర్గత వ్యవహారాలలో ఔక్యంకల్గించుకొని పంచశీల సూత్రాల్ని ఉల్లంఘించడం క్రిందికే వస్తుందన్నారు.

చైనా భారతదేశాల మైత్రిని పెంపొందింపజేయడం అత్యవసరమని పేర్కొనే ఒక తీర్మానం యీ సభలో ఆమోదించబడింది.

ఈ తీర్మానాన్ని శ్రీ గంగాధర రావు ప్రతిపాదించగా శ్రీ అబిద్ అలీఖాన్ బలపరిచారు.

అఖిలభారత శాంతి సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ రమేశ్ చంద్రీ కూడ ప్రసంగించారు.

శ్రీనివాసలాహోటి వందన సమర్పణం చేశారు.

మరో యిద్దరికి తీవ్ర గాయాలు

కాల్పులు అక్రమంగా జరిగినవని శ్రీ శంకర్, పట్టంతానుపిళ్ళెల ప్రకటన

త్రివేండ్రం, జులై 3

త్రివేండ్రంకు సమీపంలోని భీమపల్లివద్దగల చేరియథురవద్ద నేటి మధ్యాహ్నం పోలీసులు కాల్పులు జరపగా ఒక స్త్రీ వెంటనే చనిపోవడం, గాయపడిన మరొకడు ఆసుపత్రిలో మరణించడము జరిగింది. తుపాకి గాయాలకు గురియై మరొక ఐదుగురు ఆసుపత్రిలో ఉన్నారు. అందులో యిద్దరి పరిస్థితి తీవ్రంగాఉంది.

జూన్ 12 వ తేదీన ప్రారంభమైన కేరళలోని ప్రతిపక్ష ఆందోళనలో కాల్పులు జరగడంయిది నాల్గవసారి. ఇంతకుముందు అంబామలి, పుల్లువిల్ల, కోచువేలిలలో పోలీసు కాల్పులు జరిగినవి. అందులో మొత్తం 12 మంది చనిపోయారు- 36 గురు గాయపడినారు-

ప్రభుత్వం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తమ మార్గంలో వేయబడిన అడ్డంకుల్ని తొలగిస్తున్న పోలీసులపై ప్రజలు రాళ్ళవర్షం కురిపించగా యీ కాల్పులు జరపవలసి వచ్చిందని పేర్కొనబడింది- రాళ్ళు రువ్వబడిన వైపుకే కాల్పులు జరపబడినవి- మొత్తం 18 రౌండ్లు కాల్చబడినవి- గాయపడిన ముగ్గురు సబ్ ఇన్స్పెక్టర్లు, ఒక హెడ్ కానిస్టేబిల్, ఒక వాయిర్, ఒక లేన్స్ నాయిక్, 14 గురు కానిస్టేబిల్స్‌ను ఆసుపత్రిలో చేర్చడం జరిగింది."

శ్రీ శంకర్ వివరణ

కేరళ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఆర్- శంకర్, కేరళ ప్రజాసోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ పట్టంతానుపిళ్ళె కాల్పులు జరిగిన ప్రదేశాన్ని సందర్శించారు- శ్రీ శంకర్ ఆతరువాత యిలా అన్నారు: "ఈ విషయమై నేను అందరినీ ప్రశ్నించి విషయం తెలుసుకొన్నాను. కాల్పులు జరగడానికి ఎవరూ పురిగొల్పలేదని తేలింది- రోడ్డుకు అవరోధం కల్పించారని ఒక పోలీసు ఆఫీసర్ ఒక విలేఖరికి చెప్పడం విన్నాను. కాని అందులో సాత్యం ఏమీలేదు".

శ్రీ పట్టంతానుపిళ్ళెభావం

శ్రీ తానుపిళ్లె యిలా అన్నారు' "కమ్యూనిస్టు ప్రభుత్వం అవలంబిస్తున్న సిగ్గుమాలిన భయంకర విధానం ఫలితంగా యీ కాల్పులు జరిగినవి. ఈ కాల్పులు సక్రమంగా జరిగినవి కావని నాకు సమాచారం చేరింది- ఆ ప్రాంతానికిచెందిన్నాఐదుగురు స్త్రీలు నేడు కలక్టరేట్ దగ్గర జరిగిన విచారణలో పాల్గొన్నారు- కాల్పులకు అదొక్కటే కారణం కావచ్చు"

మన్నాత్ పద్మనాభన్ భావం

విమోచన సమర సమితి నాయకుడు శ్రీ మన్నాత్ పద్మనాభన్ పోలీసు కాల్పుల వార్తవిని విస్తుపోయానన్నారు- నేడు కాల్పులకు పోలీసులు సిద్ధంగా ఉన్నారని ఉదయంనుండే వదంతులు ఉన్నవి- నేటి ఉదయం కలక్టరేట్‌కు ఐదుగురు బాలికల్ని పికెటింగ్‌కు పంపినారనే కారణంగానే కాల్పులు జరపడం పోలీసులకు తగనివని-

త్రివేండ్రంలోని ఆగ్జిలరీ విషన్ ఒక ప్రకటనలో

పోలీసులు చెరియథురలోని చర్చిదగ్గర కూడ కాల్పులు జరిపారన్నారు-

విమోచన సమర సమితి, విషన్‌లు యీ సంఘటనపై రాష్ట్రపతి, ప్రధాని కేంద్ర హోం మంత్రికి టెలిగ్రాములు యిచ్చారు-

క్రైస్తవ నాయకుల ప్రకటన

కొట్టయాం, జూలై 3: కేరళలోని ప్రముఖ క్రైస్తవ నాయకులు 10 మంది నేడొక ప్రకటనలో ప్రజాస్వామ్యం విచ్ఛిన్నమై వ్యక్తి స్వాతంత్ర్యం, సాంఘిక న్యాయం మృగ్యం కాకుండాచూసేనిమిత్తమే కేరళ ప్రజలు త్యాగాలకు దిగుతున్నారన్నారు-

కుల, మత విభేదాలతో నిమిత్తం లేకుండా కేరళ ప్రజలంతా ప్రస్తుత పరిపాలన కొనసాగితే రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి గోరీ కట్టబడుతుందని భావిస్తున్నారు- అందువలననే వారు దేశంలో యీ ప్రాంతాన్ని రక్షించే నిమిత్తం పిరోచితపోరాటాన్ని జరుపుతున్నారు-

ఈ ప్రకటన బెంగుళూరునుండి 12 గురు క్రైస్తవ నాయకులు చేసిన ప్రకటనకు జవాబుగా ఉంది- కళాశాల ప్రిన్స్‌పాల్, వార్తాపత్రికాధిపతులు, మునిసిపల్ అధ్యక్షులు, మాజీ రాయబారి, మాజీ మంత్రి ప్రభృతులు యీ ప్రకటన చేసిన వారిలో ఉన్నారు-

పోలాపూర్ మునిసిపాలిటీ

పోలాపూర్, జూలై 3: కేరళలోని పోలీసు కాల్పుల్ని నిరసిస్తూ పోలాపూర్ మునిసిపాలిటీ నేడొక తీర్మానాన్ని ఆమోదించినది. రాష్ట్రపతి కేరళపాలనకు స్వస్తి చెప్పి, కొత్త ఎన్నికల్ని జరిపించాలని ఆతీర్మానం కోరుతున్నది.

పాఠశాలల మూసివేత

ఎర్నాకులం, జులై 3: మట్టన్ చెరి సబ్‌డివిజన్‌లోని కాథలిక్ మేనేజిమెంట్ క్రిందగల అనేక ప్రయివేటు పాఠశాలలు నేడు మూయబడిఉన్నవి వేసవి సెలవుల అనంతరం యీ ప్రాంతంలోని పాఠశాలలు యీరోజుననే తెరవబడాలని ప్రభుత్వము ఉత్తర్వు చేసింది.

తెరవబడిన పాఠశాలలకు కూడా చాలాతక్కువ మంది పిల్లలువచ్చారు.

ఉపాధ్యాయ సంఘ నిర్ణయం

కొట్టయాం, జులై 3; ప్రయివేటు సెకండరీ ఉపాధ్యాయుల సంఘం కార్యాచరణసమితి నిన్న సమావేశమై విద్యాచట్టంపై నేడుచర్చలకు రావలసిందిగా ముఖ్యమంత్రి యిచ్చిన ఆహ్వానాన్ని ఆమోదించరాదని నిర్ణయించబడింది. కేరళప్రభుత్వం ఉపాధ్యాయులమూలాహక్కుల్ని వమ్ముచేసిన కేరళ ప్రభుత్వపై ఖరిని ఖండిస్తూ సంఘ ప్రధాన కార్యదర్శి ఒక ప్రకటన చేశారు. బిషప్ విద్యాసమితి, నాయిర్ సర్వీసు సొసయిటీ ప్రయివేట్ పాఠశాలల మేనేజర్ల సంఘంకూడ ముఖ్యమంత్రి ఆహ్వానాన్ని తిరస్కరించడం జరిగింది.

లైతుల ప్రదర్శనం

తిండిగింజలకొరత, ధరల పెరుగుదలకు నిరసనగా వేలాదిమంది పన్నుగాదులైతులు లైతుదుస్తులు, తలపాగాలతో వచ్చి నిన్న జిల్లా కలక్టరేట్ ముందు ప్రదర్శనలుచేశారు.

రాష్ట్రపతి పాలన శరణ్యం

బొంబాయి, జూలై 3: బొంబాయి కేరళ సంఘాధ్యక్షుడు శ్రీ జి- పి- నాయర్ ఒక ప్రకటనలో కేరళ రాష్ట్రాన్ని అంతర్యుద్ధంమండి రక్షించడానికి రాష్ట్రపతి పాలనయే శరణ్యమన్నారు- అక్కడ ప్రజానికి, ఆస్తికి భద్రత లేనందువలన వెంటనే కేంద్రం జోక్యం కల్పించుకోవాలని కోరుతూ రాష్ట్రపతికి టెలిగ్రాం పంపబడింది-

పోలీసుల లాఠీఛార్జి

త్రివేండ్రం, జూలై 3: క్విలన్ జిల్లా ముఖతాల, పతనం తిట్టాఅనే రెండుచోట్ల పోలీసులు లాఠీఛార్జి జరిపారు.

ముఖతాల క్విలన్‌కు ఐదు మైళ్ళ దూరంలోఉంది. అక్కడ 200 మంది ప్రజలు ఒక పాఠశాలను తెరవకుండా చేస్తుండగా లాఠీఛార్జి జరిగింది. ముగ్గురికిగాయాలు తగిలినవి. ఆ తరువాత కొన్ని యితర పాఠశాలలకు వలె యీ పాఠశాలకూడ తెరవబడి పనిచేసింది.

నేటి ఉదయం తాలూకా ఆఫీసులో ప్రవేశించి వారి వారిని చెదరగొట్టే నిమిత్తం పతనం తిట్టాలో లాఠీఛార్జి జరిగింది.

ఈవేళ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, బసులవద్ద పికెటింగ్ జరిపి అరెస్టయినవారి సంఖ్యను అధికారికంగా ప్రకటించలేదు-

రాష్ట్రంలోని అనేకచోట్ల ట్రాన్సుపోర్టు బస్సులపై రాళ్లు రువ్వబడినవని నేటి సాయింత్రం ప్రభుత్వం ఒక పత్రికా ప్రకటనమ విడుదల చేసింది-

రాష్ట్రపతితో గోవిందన్ నాయర్ చర్చలు

న్యూఢిల్లీ, జులై 3: కేరళ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ ఎం-ఎన్- గోవిందన్ నాయర్ నేడు రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్, ఉప రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్, హోంమంత్రి పంత్‌లను కలసి కేరళ పరిస్థితిపై చర్చలు జరిపారు- రాష్ట్రపతితో అరగంటపాటు చర్చించారు.

యువజనుల తీర్మానం

యువజన కాంగ్రెసు జాతీయ కౌన్సిల్ నేడు సమావేశమై కేరళలోని పరిణామాలపట్ల ఆందోళనను వెలిబుచ్చి శాంతియుత సమరం జరిపే వారిని సమర్థించినది. శ్రీమతి ఇందిరా గాంధీ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశమౌతున్నది-

న్యాయ విచారణ జరపాలి

కేరళ ప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి డా॥ హెన్రీ ఆస్టిన్ విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ కాల్పులు, లాఠీఛార్జీలపై విచారణ జరిపించాలని కమ్యూనిస్టు ప్రభుత్వమైనా మరో ప్రభుత్వమైనా కేరళ పి-సి.సి. అభ్యర్థిస్తుందన్నారు- కమ్యూనిస్టుల భీకరచర్యలు, పోలీసుల దమననీతి పెచ్చుపెరిగి పోతున్నవన్నారు-

అందమునకు & పొదుపుదనము నరు ధరించదగిన

దుస్తులు

RAM'S DRESSES

రామ్ డ్రెసెస్

సేల్స్ అండ్ షోరూమ్

సుల్తాన్ బజార్ క్రాస్

హైదరాబాద్

పాఠశాల బాలురకు ప్రత్యేక సూతన స్టాకు గలదు.

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరమునకు	రు. 27/-
అర్ధ సంవత్సరమునకు	రు. 14/-
మూడు నెలలకు	రు. 7/-
ఒక పత్రిక వెల	7 నయా పైసలు

మూడు నెలలకు తక్కువ కాలమునకు చందాతీసికొనబడదు.

మేనేజరు
గోలకొండ పత్రిక.

లోకసభలో కేరళపై చర్చ

జనసంఘ వర్గం నిర్ణయం

పూనా, జూలై 2

పార్లమెంటు యీ మారు సమావేశమయినప్పుడు లోకసభలోని జనసంఘవర్గంవారు కేరళ సమస్యను చర్చకు తేగలదనితెలుస్తున్నది. ఆగస్టులో పార్లమెంటు సమావేశం జరుగుతుంది.

భారతీయ జనసంఘం కేంద్రకార్యవర్గం నేడు సమావేశమై యీ నిర్ణయానికి వచ్చింది.

జనసంఘం అధ్యక్షుడు ఆచార్య దేవీప్రసాదఘోష్, లోకసభలోని జనసంఘవర్గం నాయకుడు శ్రీ వి. వాజపేయులు శనివారంనాడు బయలుదేరి తిరువేంద్రం వెళ్ళి కేరళ పరిస్థితుల్ని స్వయంగా పరిశీలించనున్నారు.

అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజి

హైదరాబాద్, జూలై 2

భారత అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజిలో శిక్షణ పొందేవారిని ఉద్దేశించి ఉపన్యాసాలిచ్చేందుకు వివిధ దృక్పథాలవారిని వివిధ కాళల్వాల వారిని పిలిపిస్తున్నారు.

ఆహూతుల్లో ఈ దిగువవారు ఉన్నారు:

యు- పి- గవర్నర్ శ్రీ వి- వి- గిరి, పంజాబ్‌గవర్నర్ శ్రీ ఎన్-వి- గాడ్గిల్, శ్రీ సి. పి. రామస్వామి అయ్యర్, డా॥ లోకనాథ్, భారత స్టేటుబ్యాంకు అధ్యక్షుడు శ్రీ భట్టాచార్య, కమ్యూనిస్టు నాయకుడు శ్రీ డాంగే, శ్రీ వి. ఎన్- మీనన్, శ్రీ కుంజూ, శ్రీ దండేకర్, శ్రీ తాయా జింకిన్, ప్రొ॥ శాకర్, శ్రీ జహాంగీర్‌గాంధి, డా॥ విక్రం.

పాటియాలా మహారాజు, డా॥ చెరియన్, డా. యూ విష్ణుసాహెమున్నగువారు కూడా శాలేజీని పర్యవేక్షిస్తారు.

అద్భుతమయిన

6 వ సంయుక్త వారము

జంటనగరములలో విజయవంతముగా నడచుచున్న ఉత్తమ వినోదచిత్రము.

సుబోధ్ ముఖర్జి వారి

మ్యా రా జీ

SUBODH MUKERJI PRODUCTIONS
present
DEV ANAND
MALA SINHA

PRONOTI and ABHI
DIRECTED BY SUBODH MUKERJI
MUSIC SHANKER JAIKISHAN

తా॥ దేవానంద్, మాలాసిన్హా, అభిభట్టాచార్య, ప్రాణ్‌తిఘోష్.

ప్యాలెస్ అజంతా
హైదరాబాద్ సికింద్రాబాద్

నేడు3ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

ప్యాలెస్‌లో నేడు 4 ఆటలు :- 12-30, 3-30, 6-30, 9-30 గం॥

ప్రకాష్ పిక్చర్స్ విడుదల.
(Trupix)

విశారి సం॥ జ్యేష్ఠ బహుళపంచమి పూర్తి
శుక్రవారం తేదీ 10-7-59 వరకు
ఉదయం-5 నుండి 10-59 వరకు
(శాలివాహన శకము. 1881)
హిజరీ జూలై 4 శనివారము

పాదయాత్ర

"పాదయాత్ర మిక్కిలి ఉపయోగకరమైనది. ఇతర విధానముల వలన కలుగని ప్రయోజనములు పాదయాత్ర వలన కలుగగలవు. పాదయాత్ర వలన 'ముక్త చింతన' కలుగుటయేగాక నిర్మల ఆకాశముతో మనకేర్పడు సంపర్కము యొక్క అద్భుతమగు ప్రభావము మన మస్తిష్కములపై బడునను విషయమును. గూడ గమనించవలెను; 'చింతన'కు పాదయాత్ర మిక్కిలి ఉపయో[illegible]

--వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 32641

1959 జూలై 4
శనివారము

పాకిస్తాన్ చర్యలు

పాకిస్తాన్ చర్యలలో అడుగడుగున భారత ద్వేషము వెల్లడియగుచున్నది. నిరంతరము భారతదేశానికి వ్యతిరేకముగా పనిజేయుటయే పాకిస్తాన్ తన ప్రధాన ఆశయముగా పెట్టుకొనినట్లు కనుపించుచున్నది. పాకిస్తాన్ విధానాలు, పాకిస్తాన్ చర్యలు యీ సత్యమును తెలియజేయుచున్నవి. భారత దేశానికి యేదో విధముగా హాని కలిగించినచో, తన ఆశయము నెరవేరునట్లుగా పాకిస్తాన్ ప్రభుత్వము వ్యవహరించుచున్నదని చెప్పుటకు గడచిన పది సంవత్సరాలలో అనేక నిదర్శనాలను పేర్కొనవచ్చును.

ఈ మధ్య ఇటువంటి నిదర్శనాల సంఖ్య చాల పెరిగినది. సరిహద్దు కాల్పుల సంఖ్య దినదినము అతిశయించుచున్నది. ఈ విధముగా జరుగుచున్న కాల్పుల వలన యేదోవిధముగా కయ్యము పెట్టుకొన వలెనను ఉద్దేశము పాకిస్తాన్‌కు గలదని ఋజువగుచున్నది. సరిహద్దులను అతిక్రమించి, కాల్పులను జరుపుట పాకిస్తాన్ సైన్యానికి ఒక అలవాటుగా పరిణమించినది. కాశ్మీరులోని యుద్ధ విరమణ రేఖను అతిక్రమించి, కాల్పులు జరుపుటకు పాకిస్తాన్ వెనుకాడుటలేదు. ఈ మధ్య నే ఇటువంటి సంఘటన యొకటి జరిగినది. ఈ విషయమై భారత ప్రభుత్వము ఐక్యరాజ్య సమితి పరిశీలకులకు తన ఆక్షేపణను తెలియజేసినది. ఇటువంటి సంఘటనలు ఇంతకుముందుగూడ జరిగియున్నవి. అప్పుడుకూడ భారత ప్రభుత్వము తన ఆక్షేపణను తెలియజేసియుండెను. ఈసారి చేసిన ఆక్షేపణ పలన గూడ యేమియును ఫలితము కలుగునని చెప్పుటకు వీలు లేదు.

భారత ప్రభుత్వము పాకిస్తాన్ అతిక్రమణలు మరియు దురాక్రమణలపట్ల అత్యంత సహనముతో, మిక్కిలి ఓపికతో వ్యవహరించుచున్నది. ఈ సహనమును, యీ ఓపికను పాకిస్తాన్ భారతదేశముయొక్క దౌర్బల్యముగా పరిగణించుచున్నట్లు తోచుచున్నది. భారతదేశము తన విధానమునుగూర్చి పునరాలోచించుకొనవలసి యుండును. అస్సాం సరిహద్దు మీద సంఘర్షణలు, కాల్పులు చాల హెచ్చుగా జరుగుచున్నవి. వీని నన్నింటిని సహించి యూరకుండుటకు వీలు లేదు. ప్రజలకు ఇందువల్లకలుగుచున్న కష్ట నష్టాలు అపారమైయున్నవి. ఈ దురాక్రమణలను, యీ కాల్పులను ఇంకను సహించి ఊరకుండుటకు యేమాత్రము వీలులేదని భారత ప్రభుత్వము గమనించవలసి యుండును. ఈ విషయమై ప్రజలలో గల భావాలను భారతప్రభుత్వము గుర్తించవలసియుండును. ఓపికకు, సహనానికి కొన్ని హద్దులుఉండి తీరును. ఇప్పుడు ఆ హద్దులు పూర్తిగా దాటబడినవి.

ఈసారి పాకిస్తాన్ బజెటులో సైన్యముమీద, ఖర్చు చాల యెక్కువ చేయబడినది. మొత్తము పాకిస్తాన్ బజెటులో యీ ఖర్చు నూటికి యేబదియారు వంతుల వరకు కలదని చెప్పినచో పాకిస్తాన్ ఆయుధాలమీద యెంత వ్యయము చేయుచున్నదో స్పష్టము కాగలదు. దేశ విభజన సందర్భమున పాకిస్తాన్ భారతదేశానికి మూడు నూర్ల కోట్ల రూపాయలను ఋణపడియున్నది. ఈ ఋణములో ఒక్క పైసయైనను ఇప్పటి వరకు తీర్చబడలేదు. ప్రతి సంవత్సరము పాకిస్తాన్ బజెటులో నామకార్థమైనను ఇందుకొరకొక పద్దు కేటాయించబడుచుండెడిది. కాని యీ సంవత్సరము బజెటులో ఆ నామకార్థపు కేటాయింపు గూడ జరుగలేదు. ఈ విధముగా పాకిస్తాన్ తన విధానాలను భారతదేశ ప్రయోజనాలకువ్యతిరేకముగా రూపొందించుకొనుచు, భారత దేశానికి నష్టము మరియు హాని కలిగించుటయే తన పరమ ప్రయోజనముగా పెట్టుకొనినది. భారత ప్రభుత్వము జాగ్రత్తగా అప్రమత్తతతో వ్యవహరించి, మన దేశ ప్రయోజనాలను కాపాడుటకు గట్టి యేర్పాటులు చేయవలసిన ఆవశ్యకత గలదు.

ధూళిపేట గుడంబా కేంద్రాలమీద దాడి

పోలీసుల జాగ్రత్తా చర్యలు

హైదరాబాద్, జూలై 3

అక్రమ సారాయం తయారు చేయడానికి దొంగ వ్యాపారానికి కేంద్రంగా ఉందని భావించబడుతున్న ధూళిపేటమీద పోలీసులు దాడి జరిపారు. ధూళిపేటలో యీ దొంగ వ్యాపారులతోపాటు బతుకుతున్న కొందరు గుండాలు, ఇతరములాలు ఉన్నాయి.

నగర పోలీసు కమిషనర్ శ్రీ బి- ఎన్- కల్యాణరావు నాయకత్వాన సాయుధ దళాల ప్రత్యేక స్క్వాడ్‌లు ధూళిపేటలోని కీలక స్థానాల్లో పని చేస్తున్నాయి. కీలక స్థానాల్లో పోలీసు దళాల్ని కాపలా ఉంచి మరికొన్ని దళాలు గుడంబా రహస్య కేంద్రాలమీద దాడిచేస్తున్నాయి.

యాకుతుపురా పోలీసు దళాలు సబిన్‌స్పెక్టరు శ్రీ గురుచరణసింగ్ నాయకత్వాన ఒక జూదపు కేంద్రంమీద దాడి జరిపి 5 గురిని అరెస్టు చేశాయి. మేజస్ట్రేటు ముందువారిని హాజరు పరచగా రు. 10 ప్రతివారికి జుర్మానా వేశారు.

రవాణా సహకార సంఘాలకు ప్రోత్సాహం

ఢిల్లీలో జరిగిన రవాణా అభివృద్ధి సంఘం ఆదేశం

హైదరాబాద్, జూలై 3

రవాణా సహకార సంఘాల్ని ప్రోత్సహించాల్సిందిగా గతనెల 24 25 తేదీల్లో ఢిల్లీలో జరిగిన రవాణా అభివృద్ధి సంఘం సమావేశం ద్వారా రాష్ట్రాలకు ఆదేశంఇవ్వబడిందని తెలుస్తున్నది.

కొత్తగాకట్టిన అన్ని వంతెనలపైనా వాటి నిర్మాణవ్యయం 5 అతుకు లేదా అంతకు పైబడి, ఉంటే టోల్ టాక్స్ వసూలుచేయవలసిందిగా ప్రభుత్వాల్ని కోరుతూ రవాణా అభివృద్ధి సంఘం నిర్ణయించింది.

రాష్ట్రాల్లో రోడ్డు రవాణా జాతీయకరణ పథకాన్ని పూర్తిగా అమలు పరిచే వ్యవధి మూడో ప్రణాళికాంతం వరకూ పొడిగించాల్సిందిగా కొన్ని రాష్ట్రాలప్రతినిధులు కోరారనికూడా తెలియవచ్చింది.

దేశంలోని అన్ని రాష్ట్రాలలో ఒకే తీరు మోటారువాహనాలపన్ను విధించే విషయమై రవాణా అభివృద్ధి సంఘం అనుకూల్యాన్ని కనబరచింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున ఢిల్లీలోజరిగిన యీసమావేశంలో వి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు పాల్గొన్నారు.

తిప్పర్తి ఉన్నత పాఠశాల ప్రభుత్వానికి అప్పగింత

నల్లగొండ, జూలై 3

నల్గొండ జిల్లా తిప్పర్తిలోని ఉన్నత పాఠశాలను ప్రభుత్వానికి ఒప్పగించడానికి జూన్ 30 వ తేదీన జిల్లా కలెక్టర్ శ్రీ శ్రావణ్‌కుమార్ [ఐ. ఎ. ఎస్] అధ్యక్షతన ఒక సభ జరిగింది. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ రామదాసు యీపాఠశాల నిర్వహణబాధ్యతను ప్రభుత్వ పక్షాన లాంఛనప్రాయముగా తీసుకున్నారు.

పాఠశాలను ప్రభుత్వానికిఒప్పగించినంత మాత్రాన దాని విద్యాసంఘము బాధ్యత తీరదని శ్రీశ్రావణ్‌కుమార్ యీసందర్భంలో ప్రసంగిస్తూఅన్నారు- పాఠశాలకు ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు వచ్చునట్లు ప్రయత్నించాలనీ, ఆ చుట్టు ప్రక్కల గ్రామాలనుంచి వచ్చు విద్యార్థులకు వసతిసౌకర్యాలు కల్పించాలని అయన సంఘ సభ్యులను కోరారు.

శ్రీ రామదాసు ప్రసంగిస్తూ తెలంగాణాలో ప్రైవేటు సంస్థల ఆధ్వర్యములో వున్న అనేక పాఠశాలలను ప్రభుత్వంస్వాధీనం చేసుకున్నదన్నారు. ఈ జిల్లాలోని మనుగోడు, నారాయణపురం, చందుపట్ల గ్రామాలలో 3 ఉన్నత పాఠశాలలను ప్రభుత్వము ప్రారంభించిందన్నారు. కొత్తగా తరగతులు తెరువటానికి వసతి సౌకర్యం, కల్పించవలసిందనీ, పేద విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టించవలసిందనీ ఆయన విద్యాసంఘంవారిని అభ్యర్థించారు.

పంచాయత్ కమిటీ అధ్యక్షుడు శ్రీ నరసింహారావు ఆహూతులకు స్వాగతమిస్తూ పాఠశాల ప్రాథమిక విభాగం 75 సంవత్సరాలకు పూర్వం ప్రారంభించబడిందనీ, మాధ్యమిక విభాగము 7 సంవత్సరాల పూర్వం తెరువబడినదనీ చెప్పారు. శ్రీ కె. రంగారెడ్డి వందన సమర్పణం గావించారు.

ఆస్ట్రేలియా ప్రధాని రాబర్టు మెంజీస్ రాక

విమానాశ్రయంలో ఘనస్వాగతం

న్యూఢిల్లీ, జూలై 3

ఆస్ట్రేలియా ప్రధానిరాబర్టు మెంజీస్ ఈవేళ మధ్యాహ్నం మూడుదినాలమకాంపై భారత రాజధానీ నగరానికి చేరాడు.

కరాచీనుండి యిక్కడికి వచ్చిన మెంజీస్ దంపతులకు పాలం విమానాశ్రయంలో ప్రధాని శ్రీ నెహ్రూ, ఢిల్లీ మేయర్ శ్రీ త్రిలోక్‌చంద్, కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధి, కేంద్రమంత్రులు, సైనిక, నౌకా వైమానిక శాఖాధిపతులు రాయబారులు ఘనస్వాగతమిచ్చారు. ఎయిర్‌పోర్టు లౌంజ్‌లో ఆయనకు ప్రముఖులంతాపరిచయం చేయబడినారు.

రాబర్టు మెంజీస్ విలేఖరులతో మాట్లాడుతూ తనకు భారత ప్రధాని శ్రీ నెహ్రూతో ప్రత్యేకించి మాట్లాడాల్సిన విషయాలేమీలేవనీ అయినా అనేకాంశాలను గురించి తాము పరస్పరం మాట్లాడుకుంటామనీ తమకు చాలా కాలంనుండి పరిచయంఉందనీ ప్రపంచ వ్యవహారాలకు సంబంధించిన అనేక సమావేశాలలో ఆయన నేనూ కలుస్తూ ఉంటామనీ పేర్కొన్నాడు ఆయనతో చర్చించి నా విజ్ఞానాన్ని నేను పెంపొందించదలుచుకుంటున్నానని కూడా రాబర్టుమెంజీస్ అన్నాడు.

ప్రధాని నెహ్రూను కలిసి ప్రత్యేకంగా ఏవిషయంలోనయినా చర్చించాలని గాని ఆయనను ఒప్పించాలని గాని తాను రాలేదని కూడా ఆయన అన్నాడు.

మెంజీస్ దంపతులు రాష్ట్రపతిభవనంలో బసచేశారు.

నేటి రాత్రి మెంజీస్ గౌరవార్థం ప్రధాని శ్రీ నెహ్రూ విందుచేశారు- వారిరువురూ కొంతసేపు ముచ్చటించుకున్నారు- రేపు మెంజీస్ రాష్ట్రపతిని సందర్శిస్తాడు- రేపు మధ్యాహ్నం రాష్ట్రపతిఇచ్చేవిందుకు హాజరవుతాడు ఆదివారం సాయంత్రమాయన కలకత్తా మీదుగా ఆస్ట్రేలియా వెళ్తాడు-

పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ ఏర్పాటు

రాష్ట్ర స్థాయీసలహాసంఘ సమావేశంలో ఆలోచన

హైదరాబాద్, జూలై 3

ఆంధ్రప్రదేశ్‌లో భారీపరిశ్రమల అభివృద్ధికి సంబంధించిన స్థాయీ సలహాసంఘం యీవేళ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అధ్యక్షతన సమావేశమయి పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ స్థాపనను గురించి ఆలోచనలు జరిపింది.

ఈ పారిశ్రామికాభివృద్ధి స్థాయీ సలహా సంఘం ఇదివరలో రసాయన పరిశ్రమలు, ఖనిజాధారిత ఇంజనీరింగ్ పరిశ్రమలు, వ్యావసాయిక పరిశ్రమల అవకాశాలను పరిశీలించేందుకు ఏర్పాటుచేసిన ఉపసంఘాల నివేదికలు అంది అవి పరిశీలింపబడిన తర్వాత తిరిగి ఆ నివేదిక లాధారంగా పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ విషయంఆలోచనకుగైకొనబడుతుంది.

ఈ ఉపసంఘాలు వాటిగురుసెలలలో, తమ నివేదికలను అందజేయాల్సిఉంది

రాసాయనిక పరిశ్రమల ఉపసంఘములో మద్రాసుకు చెందిన శ్రీడి. సి. కొఠారి [కన్వీనర్], చరణ్‌రాం [ఢిల్లీ], వి. రామకృష్ణ, జి పి- విర్లా, డా॥ సయ్యద్ హుస్సేన్ జహీర్‌లు ఉన్నారు- ఖనిజాధారిత ఇంజనీరింగ్ పరిశ్రమల ఉపసంఘంలో మద్రాసుకు చెందిన ఎస్- అనంతరామకృష్ణ [కన్వీనర్], టి-ఎం- జగిశ్యానీ జె-వి- సోమయాజులు, జి-పి- విర్లా, ఎం- సోమప్ప. డా॥ సయ్యద్ హుస్సేన్ జహీర్‌లున్నారు- వ్యావసాయిక పరిశ్రమం ఉపసంఘంలో సుదర్శన్ [కన్వీనర్], జి.పి- విర్లా. వి- రామకృష్ణ, ఎ-క. బాబూభాన్, ఆర్-జి- సరియాలున్నారు-

డా॥ పి-ఎస్- లోకనాథన్ ఆధ్వర్యాన నేషనల్ కౌన్సిలాఫ్ అప్లయిడ్ అండ్ ఎకనమిక్ రిసెర్చివారు నిర్వహిస్తున్న రాష్ట్ర లెక్కోన్-ఎకనమిక్ సర్వే నివేదిక కూడా మరో మూడు నెలల్లో సిద్ధమవుతుంది- నేడు జరిగిన స్థాయీ సలహాసంఘం క్వార్టర్లీ సమావేశం తిరిగి మరో మూడు నెలలకు జరిగినప్పుడు యీ నివేదికకూడా పరిశీలింపబడుతుంది-

నేడేర్పాటైన ఉపసంఘాలు మూడూ తమ మొదటి సమావేశాలు నేడే జరిపాయి-

స్థాయీ సలహా సంఘం యీ వేళటి సమావేశంలో రాష్ట్రమందు ఫెర్టిలైజరు ఫ్యాక్టరీ స్థాపించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని కూడా పరిశీలించింది- ఈ ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీ వ్యవహారం కూడా సలహా సంఘం పర్యవేక్షణలోనిదే కనుక చర్చించబడినట్లు ఒక ప్రభుత్వ ప్రతినిధి అన్నారు.

అమెరికా రక్షణశాఖ భవనంలో అగ్నిప్రమాదం

30 మిలియన్‌డాలర్ల వరకూ నష్టం; అనేక రహస్య పత్రాలు, టేపులూ అగ్నికాహుతి

వాషింగ్‌టన్, జూలై 3

పంచకోణాకారంలోఉన్న ప్రపంచంలోనే అతిపెద్దదైన రక్షణశాఖ భవనములో నిన్న యిక్కడ కొన్ని ప్రత్యేక రహస్యపత్రములు, టేపురికార్డింగులు అగ్నిప్రమాదానికిగురై బాటినుండి విడుదలయిన పొగతో భవనమంతా ఉక్కిరి బిక్కిరి అయింది. అగ్ని నిర్వాపక దళాలు, సివిలియన్ ఉద్యోగులు కలిసి నిప్పు వార్పడానికీ, రహస్యపత్రాలను ఇతర డాక్యుమెంట్లనుకాపాడడానికీ ఎంతో ప్రయత్నించారు. పొగతో నిండిపోయిన ఆభవనంలో అసలు అగ్ని రాజుకున్న చోటికి పోవడానికి మార్గమే తోచలేదు. అక్కడి మార్గాలన్నీ రహస్య మార్గాలుగా ఉండడంతో అగ్ని నిర్వాపక దళాలవారు పైఅంతస్తుకు పోవడానికి కప్పులకు రంధ్రాలుచేయవలసి వచ్చింది.

అమెరికామీద శత్రువులు దాడి చేస్తే బాంబర్లు ఫైటర్ లను రంగంలోకి పంపించడానికి అదేళాలిచ్చే ప్రదేశం అగు విమానశాఖ కమాండ్‌పోస్టు గది మాత్రం చెక్కుచెదరలేదు.

ఈ అగ్ని ప్రమాదంలో కాలిపోయిన పత్రాలను ఇతరవస్తువులను నేడు తీసి పారేస్తుండగా ఈచర్యకు సెక్యూరిటీ దళాలు ఆధ్వర్యం, వగ్యవేక్షణ నిర్వహించాయి

ఈ అగ్ని ప్రమాదంవల్ల కనీసము 30 మిలియన్ డాలర్ల నష్టం వర్పడినట్లు అంచనా వేస్తున్నారు.

అత్యంత రహస్య డాక్యుమెంట్లుగా పేర్కొనబడుతున్నఎయిర్‌ఫోర్స్ టేప్ రికార్డులు 7 వేల చుట్టలు తగులబడి పోయాయి. నాల్గుగంటలు కష్టపడగా నిప్పుచల్లారింది.

అమెరికా రక్షణశాఖ కార్యదర్శి నీల్ మెకెల్ రాయ్ అత్యవసరఉద్యోగులు తప్ప మిగిలిన వారంతా భవనం విడిచి పోవలసిందిగా ఉత్తర్వుచేశాడు. ఈభవనంలో దాదాపు 29 వేలమంది పనిచేస్తుంటారు-

విద్యుచ్ఛక్తి సర్క్యూట్ లోపంవల్ల ఈప్రమాదం సంభవించి ఉంటుందని భావిస్తున్నారు-

వచ్చే యేటినుండి భారీయెత్తున ఆహారధాన్యాలప్రభుత్వవ్యాపారం

రేషనింగ్ అవసరంలేదు

ఈయేడాది సెప్టెంబరులోనే ధాన్యసేకరణ ధరలు నిర్ణయిస్తారు: శ్రీజైన్

బెంగుళూర్, జూలై 3

"తక్షణమేగాని మరికొంతకాలం జరిగిన తర్వాతగాని దేశంలో రేషనింగ్ ప్రవేశపెట్టాలన్న అభిప్రాయంలేదు. యుద్ధకాలంలోవలె రేషనింగ్ ప్రవేశపెట్టవలసిన పరిస్థితులు యీనాడు లేవనుకుంటున్నాను. గత సంవత్సరంకన్న యీ యేడాది ధరలు తక్కువగా ఉన్నాయి. అదీకాక ప్రభుత్వంవద్ద ఏడాది పొడుగునా అవసరాల్ని ఆదుకొనేంత ధాన్యం ఉన్నందున ధరలు పెరిగే అవకాశంలేదు. రాష్ట్రాల్లోకూడా ప్రభుత్వాలవద్ద కొందలేదుకన్న ఎక్కువ నిల్వలున్నాయి" అని కేంద్రాహారమంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ నేడు విలేఖరులకు చెప్పారు.

ధాన్యాల ధరలు తగ్గడానికి ముఖ్యకారణాలు అధికాహారోత్పత్తి, సమర్థవంతమైన పంపిణీ అని ఆయనపేర్కొన్నారు.

ఆహారధాన్యాల ప్రభుత్వ వ్యాపార నిర్వహణవల్ల దేశమంతటా రేషనింగ్ పెట్టాల్సిన అవసరంరాదని ఒకచోట ఏదైనా కొంతకష్టమేర్పడితే అది వేరే సంగతి అని శ్రీ జైన్ ప్రస్తావించారు.

ఆహారధాన్యాల వ్యాపారం ప్రభుత్వం చేపడితే మామూలు చిల్లరవర్తకులు దెబ్బతింటారన్న అనుమానం ఏమీ అక్కరలేదని శ్రీ జైన్ తెలియజేశారు. కొన్నిస్వార్థశక్తులు యీ పథకాన్ని అపజయ పరచాలని ప్రయత్నించవచ్చుగాక. కాని ప్రభుత్వం ధాన్యం పంపిణీ విషయంలో కష్టపడాల్సిరాగలదనుకోను- ప్రతియేటా చవకధరల దుకాణాలద్వారా వాల్గు మిలియన్ టన్నుల ధాన్యాలవరకు ప్రభుత్వం పంపిణీ చేస్తూనే ఉంది- ఈ పథకం అమల్లోకి వచ్చినప్పుడు నిర్ణీత ధరలకే ప్రభుత్వం చిల్లర వర్తకులకు కూడా ఆదేశిస్తుంది అని శ్రీ జైన్ వెల్లడించారు-

ఈ యేడాది కొంత అనుభవం వచ్చింది. కాబట్టి భారీయెత్తున ఆహార ధాన్యాల ప్రభుత్వ వ్యాపారం వచ్చేయేడాది చేపట్టబడుతుందని శ్రీ జైన్ అన్నారు

అయితే యీ వ్యాపారాన్ని ప్రభుత్వం గుత్త పద్ధతిన నిర్వహిస్తుందా అని ప్రశ్నించగా శ్రీ జైన్ అది ఆయారాష్ట్రాల పరిస్థితుల్నిబట్టి ఉంటుందన్నారు- ఈ విషయాన్ని నిర్ణయించి కేంద్రానికి సలహా ఇచ్చే అధికారం రాష్ట్రాలకు ఇవ్వబడిందని ఆయన చెప్పారు.

గ్రామస్థాయిలో ధాన్యాల సేకరణకు ప్రయిమరీ యూనిట్లుగా పనిచేయగల సర్వీసు కో ఆపరేటివులు స్థాపించబడిన తరువాత ఆహారధాన్యాల ప్రభుత్వ వ్యాపార పథకం నూటికి నూరుపాళ్ళు అమల్లోకి రాగలదని ఆయన ప్రస్తావించారు- మార్కెటింగ్ కో ఆపరేటివ్ సొసైటీల ఏర్పాటుకూడా జరగాల్సి ఉందని ఆయన చెప్పారు-

గడచిన సంవత్సరంలో నిర్ణయింపబడిన సేకరణ ధరలు ఉత్పత్తిదారుకు, కొనుగోలుదారుకుకూడా సరసమైనవేనని శ్రీ జైన్ మరో ప్రశ్నకు జవాబిచ్చారు- ధరలు చాల ముందుగానే నిర్ణయమైనప్పటికీ కొన్నిరాష్ట్ర ప్రభుత్వాలు వాటిని గురించి వాద ప్రతివాదాలు నడుపడంతో సేకరణ దెబ్బతిన్నది- ఈయేడాది అలాజరగదని భావిస్తున్నాను. సెప్టెంబరులోనే ధరలు నిర్ణయింపబడుతాయి అని శ్రీ జైన్ అన్నారు-

---

శ్రీసుందరయ్య రాక

హైదరాబాదు, జూలై 3

కమ్యూనిస్టు అగ్రనాయకుల్లో ఒకరగు శ్రీపుచ్చలపల్లి సుందరయ్య ఆరు నెలలు ఉస్మానియా ఆరోగ్యం బాగు నిమిత్తం గడిపి గత రాత్రి యిక్కడికి చేరారు

పుట్టకురుపు ఆపరేషన్‌కై ఆయన రష్యావెళ్ళారు- ఆపరేషన్ తరువాత రెండునెలలు విశ్రాంతి గైకొన్నారు- ఇక కాన్సర్ వ్యాధి తిరుగబెట్టదని డాక్టర్లు చెప్పారు- కాని ఆహారం విషయమై ఆయనకు వారు కొన్నిసలహాలిచ్చారు-

---

పైపులైను ప్రేలి 12గురి మృతి

మెక్సికోసిటీ, జూలై 3

మెక్సికోటు సమీపంలో ఒకపైపులైను ప్రేలిపోయిన ప్రమాదంలో దానిపక్క పనిచేస్తున్న 12మంది కార్మికులు చనిపోయారు. కనీసం 25 మంది వరకూ గాయపడ్డారు- వారిలో 13 గురి ప్రమాదకరమైనగాయాలుతగిలాయి-

నిన్న ఈప్రమాదం జరిగింది-పైపులైనుమీద మరమ్మతులుచేస్తుండగా ఆ పైపులైను ప్రేలిపోయింది- చుట్టుపక్కల అనేక గృహాలు కూడా నాశనమయ్యాయి-

సహకార మంత్రుల సమావేశం

మైసూరులో యీనెల 27,28 తేదీల్లో

బెంగుళూరు, జూలై 3

రాష్ట్ర సహకారమంత్రులు మైసూరులో జూలై28నుండి రెండురోజులుజరుగనున్నసమావేశములోపాల్గొనగలరు. భారత ప్రధాని నెహ్రూ ఆ సమావేశము ప్రారంభము చేయగలరని తెలుస్తున్నది. జూలై 27 వ తేదీన మైసూరు రానున్న భారత ప్రధాని ప్లానింగు కమిషన్ ఉపాధ్యక్షుడు శ్రీ వి. టి. కృష్ణమాచారిచే జూలై 23న ప్రారంభోత్సవము జరుపబడు కమ్యూనిటీ డెవలప్‌మెంటు వార్షిక సమావేశమున గూడ ప్రసంగించగలరు. కేంద్ర సమాజాభివృద్ధి శాఖామంత్రి శ్రీ యస్. కె. డే పై సమావేశములలో పాల్గొనగలరు.

జూలై 28 నుండి ప్రారంభము కానున్న సభలకు దేశంలోని అన్ని ప్రాంతాల నుండి 250 మందికి పైగా ప్రతినిధులు, రాష్ట్రాల మంత్రులు, డెవలప్‌మెంటు కమిషనర్లు పాల్గొనగలరని ఊహించబడుతోంది.

ఈ సమావేశంలో కమ్యూనిటీ డెవలప్‌మెంటు కార్యక్రమాలు, గ్రామపంచాయతీల అభివృద్ధి, సహకార సంఘాలకు, పంచాయతులకు మధ్యగల సంబంధాలు అధికారులకు అనధికారులకు శిక్షణ ఇచ్చుట అదిగాగల అంశాలు చర్చించబడుతాయి.

మైసూరు రాష్ట్రంలోని అన్ని జిల్లాల డిప్యూటీ కమిషనర్లు మైసూరులో జూలై 20,21 తేదీలలో సమావేశమై సహకార సంఘాల అభివృద్ధి, వ్యవసాయము, ఆహారోత్పత్తికి సంబంధించిన అంశాలను చర్చిస్తారు. శ్రీ వి టి. కృష్ణమాచారి సమావేశంలో ప్రసంగిస్తారు.

ప్రపంచ ఆహార సంస్థ ఆధ్వర్యాన నిర్వహించబడుచున్న ఆసియా ప్రాంతీయ ఆహార నిపుణుల సెమినార్ గూడ మైసూరులోనే ఆగస్టు 1వ తేదీనుండి 9 వరకును, అంతర్జాతీయ తత్వవేత్తల సంస్థ సమావేశము ఆగస్టు 27 నుండి సెప్టెంబరు 3 వరకు జరుగుతుంది.

తూర్పు పాకిస్తాన్‌లో కాల్వలద్వారా రవాణా

అభివృద్ధి సౌకర్యాలకై అమెరికా ఋణ సహాయం

వాషింగ్‌టన్, జూలై 3

తూర్పు పాకిస్థాన్‌లోని ప్రదేశాంతర జలమార్గ రవాణా సంస్థకు గాను 1750000 డాలర్లు ఋణం యివ్వడానికి అమెరికా అభివృద్ధి ఋణనిధి వారు అంగీకరించినట్లు ప్రకటింపబడినది-

తూర్పు పాకిస్థాన్‌లో కాలువల ద్వారా రవాణా సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి వలసిన విదేశీద్రవ్యం సమకూర్చుకోడానికి ఈ ఋణం విని యోగపడుతుంది.

ఇల్లుకూలి ఒకరి మృతి

సూరత్, జూలై 3

గడచిన మూడుదినాలుగా సూరత్ జిల్లాలో తీవ్రమయిన వర్షాలు కురిసి తుఫానుగాలి వీస్తున్నఫలితంగా ఇక్కడికి 50 మైళ్ళ దూరానఉన్న బుల్సార్ నగరంలో ఒక ఇల్లుకూలి ఒకరు చనిపోయారు, మరొకరు గాయపడినారు

నిన్నటినుండి మాత్రం ఇక్కడవర్షములు కొంచెం తెరిపిచ్చాయి. నేడు సూర్యకాంతి కని పించింది.

నూతన నేత్రాంజనం 'పునర్నవ'

కళ్లద్దాలతో పనిలేకుండా చేయగల ఓషధి: ఆయుర్వేద రిసెర్చి కౌన్సిల్ ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 3

యావత్తుదేశమంతటా సాధారణముగా ఎక్కడబడితే అక్కడ దొరుకగల "పునర్నవ" [గలేజు] అనే ఒకఓషధి నేత్ర వ్యాధులకు అమోఘంగా పనిచేస్తుందనీ 'ఇకలాభంలేదు, నయంకాదు' అనుకొనేవ్యాధుల్నికూడా అది నయం చేయగలదనీ ఆయుర్వేద రిసెర్చ్ కౌన్సిల్ ద్వారా తెలుస్తున్నది.

ఇది చాల చౌకగా దొరికే ఓషధి. నాల్గు నేర్లు ఒక్క అణాకు లభించగలదని కౌన్సిల్ తెలుపుతున్నది.

మామూలుగా కళ్లద్దాలు వాడడం ప్రారంభిస్తే ఇక వదలడం కష్టమనీ, అసాధ్యమనీ అంటారు, కాని ఈఓషధి వాడితే తిరిగి దృష్టి సరి అవుతుందట- పునర్నవ ఓషధి రసం తీసి ఆ రసాన్ని విమలజ్యోతి అను మరో ఓషధితో తయారైన పొడితో కలిపి కళ్ళకు వాడితే నేత్ర వ్యాధులు నశిస్తాయని ఢిల్లీలోని ఆయుర్వేద రిసెర్చ్ కౌన్సిల్ ద్వారా తెలుపబడింది

దేశవాళీ మందులకు సంబంధించిన మాజీ సలహాదారు పునర్నవ ఓషధి వాడినందుననే 61 సంవత్సరాల వయస్సులో కూడా ఎట్టి దృష్టి దోష

ఇన్‌ఫెంటోన్

గ్రైప్ వాటర్

తక్షణ నివారణకు

పసిబిడ్డలకు దివ్యమైన గ్రైప్ మిక్చర్. కడుపు నొప్పి, పళ్ళ వచ్చుచున్నప్పుడు, కడుపులో వాయువువల్ల, కలిగే జబ్బులకు తక్షణ నివారణము. పసిబిడ్డలకు ఆనందంగాను ఆరోగ్యంగాను వుంచును. 40 ఏళ్లకు మించి బాగుగా ప్రసిద్ధమైవున్నది.

తయారుదారు:
హైదరాబాద్ కెమికల్స్ అండ్ ఫార్మాస్యుటికల్ వర్క్స్ లిమిటెడ్.
హైదరాబాద్-దక్కన్

నవాబుల బంగ్లాల నుండి సంపాదించినవి,
(తప్పక దర్శించండి)
గొప్ప వేలం అమ్మకము
(మూసాబిల్డింగ్, అబిడ్‌రోడ్, హైదరాబాద్.
గోల్డెన్ ఫేమ్‌తో పెద్దసైజుల ఫ్రెంచి అద్దములు, పెద్ద సైజుల ఇంగ్లీషు ఆయిల్ పెయింటింగ్స్, పూర్వపు వైనా క్యూరియోలు, కట్ గ్లాస్ పీసులు, చాందిలరీలు మారబుల్ & కంచుబిగ్రహములు, పర్షియన్ & ఇంగ్లీషు తివాచీలు, క్రాకరి & కట్లరీ మరియు వేలాది అత్యుత్తమ ఆకర్షణీయ వస్తువులు మరియు ఇంగ్లీషు, బొంబాయి తయారీల హై క్లాస్ ఫర్నిచర్,
నేడు తనిఖీ రోజు మరియు రేపు వేలం రోజు.
(జె. మూసా & సన్స్)
ఆక్షనీర్స్
బ్రాంచి, ముసాబిల్డింగ్, అబిడ్‌రోడ్, (ఫోన్- 4849)

అద్భుతమయిన 6 వ సంయుక్త వారము
నవశక్తి ఫిలిమ్స్ వారి
మాయింటి మహాలక్ష్మి

సాగర్ & చిత్రా
హైదరాబాద్. సికింద్రాబాద్.
నేడు 3 ఆటలు: 2-14, 6-00 మరియు 9-30.
మరియు సూర్యకాంతి - వరంగల్
(Nima) నవయుగ రిలీజ్.

ఇంపయిన 5 వ సంయుక్త వారము
శాస్త్రీయ మైన సంగీతముతో
కుటుంబముల ఆకర్షించు ఉత్తమ కథావస్తువు.
సుభాష్ పిక్చర్స్ వారి
బేదర్ద్ జమానా క్యాజానె
అశోక్‌కుమార్ 'నిరూపరాయ్' ప్రాణ్, జలీన్, సుదేశ్, హెలెన్, షేక్.
దర్శకత్వం: బాబూభాయ్‌మిస్త్రీ. సంగీతం: కళ్యాణ్‌జీవీర్‌జీ
ప్రభాత్ - హైద్రాబాద్.
ఆటల సమయాలు 3-30, 6-30, 9-30 గం॥
[Trupix] (శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల)

నేటిరాత్రి నేటిరాత్రి
ఆకర్షణీయమైన అత్యుత్తమ ప్రేమఘట్టములతో దోపిడీజట్టులోని బాలిక తన సాహసోపేత కృత్యముల చిత్రించినది.
శాంతినికేతన్ ఫిలిమ్స్
'సి. ఐ. డి. గరల్'
తా॥ గీతాబాలి, బాలరాజ్‌సహాని, కన్హయలాల్, పతంజల్, కుముద్‌త్రిపాఠి, హెలెన్.
అశోక్ మనోహర్
హైదరాబాద్. సికింద్రాబాద్.
నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥
జ్యోతి డిస్ట్రిబ్యూటర్స్ విడుదల. (Trupix)

రేపటి కార్యక్రమములు

హైదరాబాద్-ఎ
405-4 మీ (740 కిలోసైకిళ్లు)
ఆదివారం, జూలై 5

ఉ॥ 6-30 సుప్రభాత్ (రి), 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని 7-00 తె.వా., 7-15 సంప్రదాయ కార్యక్రమం [విజయవాడనుండి రిలే] 7-30 విజయవాడవలె 7-45 సంగీత శిక్షణ 8-00 అం. వా., 8-15 హిం. వా., 8-30 జి.ఎస్. దంతాలే [ఎ.రి] 8-45 హిందీపాటలు 9-00 పిల్లల కార్యక్రమము [హిందీ] 9-30 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్ [రి]. 1-00 రంగవల్లి మీ రేమంటారు: ఈ రోజుల్లో కూడ పాత మర్యాదలు, లాంఛనాలు ఉండాలంటారా? మీరుకోరినపాటలు, మంగళం 1-30 జానపద గేయాలు [ఎ.రి]. 1-50 తె.వా. 2-00 ఉపాబిందూ: గీత్, భజన్ 2-10 ఉ-వా, 2-20 బాలవినోదం, రారండి, దాహం దాహం, నాటిక మామయ్య తమాషా, బాలవేదిక మీకొరకొత్తపాట. మీ ఉత్తరాలు, ఏరీ బిందూ 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు 6-15 నగర వాణి, దేవుడుమేలుచేస్తే నాటిక, నగర విశేషాలు, లేఖలకు సమాధానాలు, లలిత సంగీతం 7-00 తె.వా, 7-15 కన్నడ కార్యక్రమం, 7-30 నీహార్-సంగీతరూపకం: రచన: వి- రామమూర్తి, "రేణు" 8-00 చిత్రసీమ [రి] 8-30 ఢిల్లీవలె 8-50 ఉషాబిందూ: సుగమ్‌సంగీత్ 9-00 అం. వా., 9-15 ఉ.వా., 9-30 ఎ.కె.సి నటరాజన్. క్లారినెట్ (ఎ.రి). 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాద్-బి
42-02 మీ (7140 కిలోసైకిళ్లు)
ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 8-45 వి. అంకయ్య, 9-30 ప్రసార సమాప్తి.

30.86 మీ [9720 కిలోసైకిళ్లు]
మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె 2-10 శాస్త్రీయసంగీతం [రి]. 2-20 హైదరాబాద్ ఎ వలె 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.14 మీ [4988 కిలోసైకిళ్లు]
సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము, బుర్రకథ, ప్రకటనలు, ధరలు, వాతావరణము 7-00 తె.వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, పొలం దున్నే పుల్లాయి సంగీత రూపకం 7-30 వి. అంకయ్య 8-00 హైదరాబాద్ ఎ వలె 9-15 వి సరళ: లలిత సంగీతం 9-30 హైదరాబాద్ ఎ వలె 10-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ
357.1 మీటర్లు [840 కిలోసైకిళ్లు]
ఉ॥ 6-30 శుభోదయం, 6-35 వాద్యసంగీతం, 6-40 భక్తిరంజని, 7-00 తె.వా, 7-15 అమరవాణి 7-30 బాలమురళీకృష్ణ, మేళ రాగ కీర్తనలు 7-45 సంగీత శిక్షణ 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 పాలవెల్లి 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 ఎస్. వి. ఆర్. విఠలరావు 1-00 రంగవల్లి [హైదరాబాద్ నుండి రిలే] 1-30 మైసూరు టి. చౌడయ్య: వయొలిన్ [రి], 1-50 తె-వా, 2-00 లలితసంగీతం [ఎ.రి], 2-20 బాలవినోదం [హైదరాబాద్ నుండిరిలే] 3-00 వాసాకృష్ణమూర్తి: వీణ [కొవ్విడి హనుమంతరావు: మృదంగం, అన్నవరపు గోపాలం: ఘటం 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7 00 తె.వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 వార్తా చిత్రాల సమీక్ష 7-40 లలిత సంగీతం: పి. రమణకుమారి 8-00 ఎస్.పి.ఆర్. విఠలరావు 8-30 ఢిల్లీ వలె 8-45 వీణ ధనం (రి.). 9-00 అం.వా., 9-15 లలిత సంగీతం పి-రమణకుమారి 9 30 ఆంధ్రదేశపు జానపద గేయాలు 9-50 విరామ సంగీతం [రి], 10-00 భక్తిరంజని 10-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

మానవుని అంతరిక్ష యాత్రకు సన్నాహాలు
ఏడుగురు యాత్రికుల ఎన్నిక

వాషింగ్‌టన్, జులై 3

ఇటీవల భూమికి 300 మైళ్ళు ఎత్తుకువెళ్ళి అంతరిక్షంలో విజయవంతముగా వయనించి వచ్చిన వానరాలు, మానవుడు అంతరిక్ష యానంలో ప్రైకివెళ్లేటప్పుడూ, తిరిగి క్రిందికి వచ్చేటప్పుడు, విపరీత వేగాలకు తట్టుకోగలడనీ, భార రహితస్థితి అతని జేమీ చేయదనీ నిరూపించినవి.

ఈ ఫలితాలు ఆధారంగా ప్రయోగాలు సాగుతున్నవి. నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ [నాసా] మానవునితో ఉపగ్రహాన్ని ప్రయోగించి భూ ప్రదక్షిణలుచేయించటానికి, ఆ మానవ అంతరిక్ష వాహనాన్ని తిరిగి భూమికి రప్పించటానికి, అంతరిక్ష వాతావరణానికి మనిషి తట్టుకొనగలశక్తి పరిశీలించటానికి పరిశోధన కావిస్తున్నది. "మ్యాన్-ఇన్-స్పేస్" ప్రాజెక్టు [అంతరిక్షంలోమానవుడు] అనే యీ పథకాన్నే "ప్రాజెక్టు మెర్క్యురి" అంటున్నారు.

ఎస్కేప్ ప్రయోగంలో, రాకెట్ తిత్తిలోని ప్రయాణికుడు అవసరమైతే దాన్ని వదలిపెట్టి భూమికి తిరిగి రావటానికి వీలుకల్పించే రాకెటు ఎస్కేపు విధానం ఉపయోగిస్తారు.

మనిషి భూమిమీద పడినప్పుడు దెబ్బ తగలకుండా చేయటానికి ఒక మెత్తని పదార్థాన్ని కనుగొనే విషయమై, వాటికి సంబంధించిన సమూనాలతో పరిశోధనలు సాగిస్తున్నారు ముడుతలు, ముడుతలుగా ఉండే ప్లాస్టిక్, అల్యూమినమ్, పీచుపీచుగా ఉండే నెల్యులోజ్ వంటి పదార్థాలను తేనెపట్టుల్లాగా తయారుచేసి ఇందుకుగాను పరిశీలనలు జరుపుతున్నారు.

అంతరిక్షపు తిత్తిలో ప్రయాణము చేసే మనిషికి హీనపక్ష 300 పౌండ్ల బరువుగల పరికరాలయినా ఉండాలి. ఈ పరికరాలు అంతరిక్ష ప్రయాణికునికి వలసిన గాలిపీడనం సమకూర్చుతవి- ఎక్కుడు, దిగుడు అధిక వేగాల నుంచి రక్షిస్తవి. ఎప్పటికప్పుడు ప్రాణవాయువు సరఫరా చేస్తవి- అతడు వదిలిన బొగ్గుపులుసు వాయువును ఆ తిత్తినుండి వెలుపలకు త్రోసివేస్తవి. ఆహారం, నీరువంటి ఇతర అవసరాలను సమకూర్చుతవి- ప్రయాణపు స్థితిగతులను కంట్రోలు చేసుకోటానికి అవకాశం కల్పిస్తవి.

ఏడుగురు మెర్క్యురీ ఆస్ట్రోనాట్లు- అందులో ఒకరు తొలిఅమెరికన్ అంతరిక్ష ప్రయాణికుడు కాగలడు- అంతరిక్షయానంలో ఎదురయ్యే భౌతిక, మానసిక పరిణామాలను అధిగమించటానికి తగిన శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు.

తొలి అంతరిక్ష ప్రయాణాలు బాలిస్టిక్ క్షిపణులు [మిసైల్స్] ద్వారా, పోవటం-తిరిగి రావటం- జరగవచ్చునని భావించబడుతున్నది. తర్వాతి, మనుషులతో ఉపగ్రహాలు పంపి కొంతకాలంపాటు భూ ప్రదక్షిణాలు చేయించి తిరిగి భూమికి రప్పించటం. చివరకు అంతరిక్ష వేదికలను నిర్మించటానికి యత్నాలు జరుగుతవని నాసా అధికారులు చెబుతున్నారు.

ప్రస్తుతం, తొలిప్రాజెక్టు మెర్క్యురీ ఉపగ్రహాన్ని పంపి భూమికి 120 మైళ్ళ ఎత్తున భూప్రదక్షిణలు చేయించటానికి పథకాలు చేస్తున్నారు.

ఇప్పటికి తెలిసిన సమాచారాన్ని బట్టి ఈ 120 మైళ్ళ ఎత్తు ప్రదేశం భూమిపైన రేడియేషన్ బెల్టుకు దిగువగా ఉన్నది.

అమెరికా తన అంతరిక్ష కార్యక్రమంలో భాగంగా, మనిషిని అంతరిక్షపు అంచులకు తీసుకువెళ్ళే నిమిత్తం ఒక విమానం తయారుచేసింది. ఈ విమానం రాకెటు షిప్ ఎక్స్- 15 రేపటి అంతరిక్ష నౌకకు మార్గగామి. ఈ ఎక్స్- 15 విమానం గతమాసములో అంతరిక్షపు టంచుల్లో యాత్రి చేసింది. 3800 అడుగుల ఎత్తులో మరొక నౌకనుండి ఇది పైకిలేచింది- పొట్టిగా, సన్నగా, కురచ రెక్కలు గలిగిఉండే ఎక్స్- 15 విమానం, గంటకు 36 000 మైళ్ళవేగంతో 100 మైళ్ళఎత్తుకుపైగా వయనించటానికి ఉద్దేశించిన శకటం.

ఈ మానవ వాహకశకటం, 1000 పౌండ్ హీట్ డిగ్రీ లనుండి మైనస్ 300 పౌండ్ హీటు డిగ్రీలవరకు గల ఉష్ణోగ్రతలకుతట్టుకోవలెననే మరొక లక్ష్యంతో కూడా నిర్మించబడింది- ఇది అంతరిక్షంలో 100 మైళ్ళ నుంచి భూమి వాతావరణంలో ప్రవేశించేటప్పుడు ఎర్రని నిప్పులాగా మండుతుంది- అయితే ఎంతటి వివరితపు ఉష్ణోగ్రతలలో నయినాసరే అమిత వేగంతో సురక్షితంగా అధిగమించి వయనించే విధంగా దీన్ని తయారుచేశారు- భూమి గాలిపొరలోకి తిరిగి ప్రవేశించేటప్పుడు ఎక్స్-15 విమానం రక్షణకు, నికెల్ మిశ్రమలోహపు కప్పు ఉంటుంది- ఈ కవచం గుండా లోపలకు ప్రవేశించే ఏపాటి వేడి నయినాసరే శకటంలోపలివైపు తాపదం చేసిన టిలేనియం, స్టెయిన్‌లెస్ స్టీల్ నిరోధిస్తవి.

మూడో ప్రణాళికలో విద్యార్థేతర యువజనులకు ప్రాధాన్యం
సంక్షేమ వ్యవహారాలను గూర్చి పరిశీలన

న్యూఢిల్లీ, జులై 3

ప్రణాళికా సమితి తాలూకు సాంఘిక సంక్షేమ నిర్వహణ బృందం నియమించినయువజన-(విద్యార్థేతర)-సంక్షేమ వ్యవహార ఉపసంఘం తృతీయ పంచవర్షీయ ప్రణాళికలో చేర్చదగు యువజన సంక్షేమ కార్యక్రమాలను గురించిన పరిశీలన ప్రారంభించింది

ప్రథమ, ద్వితీయ ప్రణాళికలలో యువజన సంక్షేమం నిమిత్తం కేటాయించిన సొమ్ము ప్రధానంగా విద్యార్థులకే లాభాన్ని చేకూర్చిందని యీ ఉపసంఘం అభిప్రాయపడింది. దేశంలో 16-21 సంవత్సరాలమధ్య వయస్కులైన దాదాపు 392 లక్షల యువజనాభాలో నూరింట 95 వంతుల మంది విద్యార్థేతరులే. తృతీయ ప్రణాళికలో యువజన సంక్షేమానికి కేటాయించే మొత్తంలో కనీసం సగభాగం విద్యార్థేతర యువజనులకే ప్రత్యేకించాలని యీ ఉపసంఘం అభిప్రాయపడింది. యువజనులకు సౌకర్యాలూ, అవకాశాలూ కల్పిస్తూనే, సమాజానికి వారి వల్ల తగులాభం చేకూరేటట్లుగా యీ కార్యక్రమాలను రూపొందించాలని సూచించింది

జాతీయ స్థాయిలోనూ, రాష్ట్ర స్థాయిలోనూకూడా యువజన సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేయాలని కూడా సూచించబడింది. తాలూకా మేజా జిల్లా, తాలూకా స్థాయిలలో కూడా యిలాంటి బోర్డుల నేర్పాటు చేసి యీ కార్యక్రమాలను విశేంద్రీకరించ వచ్చునని భావించబడుతున్నది సంక్షేమ కార్యక్రమాలకు తగినంత మంది సుశిక్షితులైన సిబ్బంది లభించేటందుకువీలుగా, యీబోర్డులు యేర్పడగానే ప్రాధాన్యమిస్తూ, స్వల్పకాలిక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించాలని యీ ఉపసంఘం సూచించింది. నిజానికి, తృతీయ ప్రణాళిక ప్రారంభమయ్యేనాటికే, కొంతమంది సుశిక్షితులైన సిబ్బంది తయారై వుండాలి.

విద్యార్థేతర యువజనుల సంక్షేమ కార్యక్రమాలకు కేటాయించిన సొమ్ములో కొంత భాగాన్ని బాలికలకు ప్రత్యేకించాలనికూడా తలపెట్టబడింది. యువజన సంక్షేమ సమస్యలను పరిశీలిస్తున్న యీ ఉపసంఘం యీరంగంలో ప్రవీణులైనవారి సహాయంతో ఒక సమగ్ర ప్రణాళికను రూపొందిస్తుంది.

గ్రామగృహ సమూనాల పోటీ
ఉత్తమమైనవాటికి 18 పథకాల బహూకరణ

న్యూఢిల్లీ, జులై 3

కేంద్ర వర్క్సు, గృహాలు, సరఫరాల మంత్రిత్వశాఖ తాలూకు జాతీయభవన నిర్మాణ సంస్థ గ్రామీణ గృహ సమూనాల పోటీని జరుపనున్నది. స్థలం ఖరీదుకాక, ఉష్ణ అనావృష్టి ప్రాంతాలు, ఉష్ణశీతోష్ణ ప్రాంతాలూ కొండ ప్రాంతాలలో ఒక్కొక్క ప్రాంతంలో రూ. 1,000, రూ 1,500, రూ 2,500 ఖరీదు చేసే ఇళ్ళను నిర్మించడానికి సమూనాలను పంపవలసిందిగా ఆ సంస్థ కోరింది. అంటే మొత్తం 9 రకాల సమూనాలకు పోటీ జరుగుతుంది. ఒక్కొక్క వర్గానికి మొదటి, రెండవ బహుమతులుంటాయి- మొదటి బహుమతి క్రింద 500 రూపాయలు విలువచేసే పతకం, రెండవ బహుమతి క్రింద 3 వందల రూపాయలు విలువచేసే పతకం బహూకరిస్తారు.

భారతప్రభుత్వం ప్రతినిధి, ఇండియన్ ఇన్‌స్టిట్యూటు ఆఫ్ ఆర్కిటెక్చు సంస్థ ప్రతినిధి ఇన్‌స్టిట్యూటు ఆఫ్ ఇంజనీర్సు-[ఇండియా]-ప్రతినిధిగల ఒక బహుమతి నిర్ణాయక సంఘం యీ సమూనాలను పరిశీలిస్తారు సమూనాలను పోటీకి పంపవలసిన ఆఖరుతేదీ 1959 ఆగస్టు 31

ఈపోటీ తాలూకు నిబంధనల పత్రికలు, ప్రవేశపత్రాల ప్రతులు, యీ క్రింది చిరునామాలో దేనికైనా వ్రాసి పొందవచ్చును:

డైరెక్టరు, జాతీయ భవన నిర్మాణ సంస్థ, 11-ఏ, జనపథం, న్యూఢిల్లీ, లేక ఇండియన్ ఇన్‌స్టిట్యూటు ఆఫ్ ఆర్కిటెక్చు, బొంబాయి, లేక ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్సు - [ఇండియా]- కలకత్తా

బొంబాయి గవర్నర్‌కు మాతృ వియోగం
వారణాసి, జులై 3

డా॥ భగవాన్ దాస్ భార్య, బొంబాయి గవర్నర్ శ్రీ శ్రీప్రకాశ తల్లిఅగు శ్రీమతి చమేలీదేవి యీఉదయం ఇక్కడ స్వర్గస్థురాలైంది- ఆమె వయస్సు 85 సంవత్సరాలు. శ్రీప్రకాశ తదితర బంధువులు మరణసమయంలో ఆమెవద్దనే ఉన్నారు.

వ్యవసాయం, చేనేత టెక్నికల్ పరీక్ష ఫలితాలు
హైదరాబాదు, జులై 3

గత ఏప్రిల్‌లో నిర్వహింపబడిన వ్యవసాయం [లోయర్, హాయ్యర్] టెక్నికల్ పరీక్ష ఫలితాలు యీ దిగువ ఇవ్వబడుతున్నాయి. ఈ సందర్భంలోనే చేనేత టెక్నికల్ పరీక్ష [లోయర్, హాయ్యర్] ఫలితాలు కూడా వెల్లడింపబడుతున్నాయి.

వ్యవసాయం (లోయర్)
ప్రథమ తరగతి: 6155 [చిత్తూరు]; ద్వితీయ తరగతి: 94 [శ్రీకాకుళం]: 1792 1841 43 66 68 69 73 76 78 80 91 [రాజమండ్రి]: 1930 31 32 36 37 40 41 69 70 73 2009 85 2144 46 50 55 66 [ఏలూరు]: 2960 61 [మచిలీపట్నం]: 3523 60 [విజయవాడ]: 4354 55 58 59 61 62 66 67 70 77 78 79 4460 67 68 [గుంటూరు]: 6013 15 [కడప]: 6154 56 [చిత్తూరు].

వ్యవసాయం (హాయ్యర్)
ప్రథమ: 6230 [చిత్తూరు]; ద్వితీయ: 1797 1800 46 [రాజమండ్రి]; 1920 21 23 65 67 68 2086 [ఏలూరు]; 2469 [భీమవరం]; 4373 75 76 83 85 [గుంటూరు]: 4992 [నెల్లూరు]; 5829 [అనంతపూర్]; 6014 [కడప]-

చేనేత (లోయర్)
ద్వితీయ: 2 3 4 5 7 9 20 21 22 23 28 30 31 32 33 37 38 40 42 45 55 60 64 [రాజమండ్రి], 73 74 78 79 80 82 84 89 96 [పూల్లంపేట], 99 100 1 7 10 12 13 20 21 25 30 31 32 33 34 37 46 [గుంటూరు]-

చేనేత (హాయ్యర్)
ద్వితీయ: 157 60 62 63 65 73 [కాకినాడ]-

హోషంగాబాద్‌లో మరో సెక్యూరిటీ ప్రెస్ స్థాపన
కెనడా సంస్థతో కలిసి భారత ప్రభుత్వ కృషి

భోపాల్, జులై 3

కెనడా దేశపు ఒక సంస్థతో కలిసి భారత దేశంలో రెండో సెక్యూరిటీ ప్రెస్‌ను భారత ప్రభుత్వం హోషంగాబాద్‌లో [మధ్యప్రదేశ్] ఏర్పాటు చేయదలుస్తున్నది.

ఈ సెక్యూరిటీ ప్రెస్ కై కోటిన్నర రూపాయల ఖర్చవుతుంది. ఈ ప్రాజెక్టు బహుశా మూడో ప్రణాళికలో చేర్చబడగలదని తెలుస్తున్నది. ఈ సెక్యూరిటీ ప్రెస్ స్థాపనకై స్థలాన్నికేటాయించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్రం కోరింది స్థల నిర్ణయానికై రాష్ట్ర ప్రతినిధులు, కెనడా ప్రతినిధులు కలిసిన ఒక జట్టు పరిశీలన జరిపింది. ఈ పరిశీలనలో హోషంగాబాద్ - రసూలియారోడ్ మీద ఒక ప్రదేశాన్ని ఎన్నుకోడం జరిగింది.

ప్రస్తుత ఏర్పాట్ల ప్రకారం పని వచ్చేయేడు ప్రారంభించబడుతుంది. యంత్రాలు మాత్రం 1961లో స్థాపితమౌతాయి.

బొంబాయి రాష్ట్రంలోని నాసిక్‌లో ఒక సెక్యూరిటీ ప్రెస్ పని చేస్తున్నది.

.....

మిగతా రాష్ట్రంతో బస్తర్ తెగ తెంపులు
అధిక వర్షాల ఫలితంగా ఐంధ్రావతీనది వరదలు

రాయిపూర్, జులై 3

మధ్యప్రదేశ్ ఆగ్నేయ ప్రాంతములో విపరీతమైన వర్షాలు పడటం వలన బస్తర్ జిల్లా నిన్నటినుండి మిగతా రాష్ట్రంలో సంబంధాలు తెంచుకొన్నది. బస్తర్ జిల్లా కేంద్రం జగ్దల్ పూర్‌కు రోడ్డు రవాణా సౌకర్యాలు లేకుండా పోయినవి. ఐంద్రావతీ నదిలో నీటిమట్టం ప్రమాదాన్ని సూచించే గుర్తును దాటింది. నీరు జగ్దల్ పూర్ పట్టణంలోని కొన్ని వార్డులలో ప్రవేశించింది చాల రోడ్లు జలమయమైనవి.

.....

గత 8 నెలలుగా అణ్వాస్త్ర ప్రయోగాలు లేవు
బ్రిటిష్ ప్రధాని ప్రకటన

లండన్ జులై 3

బ్రిటిష్ ప్రభుత్వానికి తెలిసినంత వరకూ గడచిన 8 నెల్లోను ఎక్కడా అణ్వాస్త్ర ప్రయోగాలు జరుగలేదు అని బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ మాక్మిలన్ నిన్న కామన్స్ సభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ ప్రకటించాడు.



అమెరికాలో రోదసీ నౌకల నిర్మాణంలో 1957 నుండి ప్రగతిసూచించబడుతున్నది. అనేక ప్రయివేటు కంపెనీలుకూడా పూనుకుంటున్నాయి- కాలిఫోర్నియాలోని శాంటా మోనికా యందుగల డగ్లస్ ఏర్ క్రాఫ్టు కంపెనీలో ఒక భాగం యీ చిత్రంలో చూడనగును.

సహకార వ్యవసాయ సంఘాలు
నిర్వహణ బృందం ప్రశ్నావళి

న్యూఢిల్లీ, జులై 3

ప్రతిరాష్ట్రంలోనిపదినహకారవ్యవసాయ సంఘాలను గురించి సమాచారం కోరుతూ, శ్రీ యస్ నిజలింగప్ప అధ్యక్షతకింద యిటీవల నెలకొల్పబడిన సహకార వ్యవసాయ నిర్వహణ బృందం అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకూ ఒక ప్రశ్నావళిని పంపారు-

ఆ సంఘాలు వ్యవసాయ విషయాలలోనూ, సహకారవిషయాలలోనూ నిర్వహిస్తున్న కార్యకలాపాల వివరాలను అందజేయవలసివుంది. ప్రస్తుతం పనిచేస్తున్న సహకార వ్యవసాయ సంఘాలలో మంచి, చెడ్డ, పనికిరాని 150 సంఘాల సమాచారాన్ని తెలుసుకోవాలన్న ఉద్దేశమే ఈ ప్రశ్నావళి జారీచేయడానికి కారణం-

ఆ సంఘాల సభ్యత్వం, నిర్వహణ, పని పంపిణీ, సహాయ పరిక్రమల వ్యవస్థీకరణ, సిబ్బందికి నియామక పద్ధతులకు సంబంధించిన సమాచారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు సేకరించాలి. ఆ సంఘాల సభ్యులు చేస్తున్న పనులూ, పశుసంపద, వ్యవసాయ పనిముట్లు, ఆదాయం పంపిణీచేసే పద్ధతి, ప్రభుత్వ సహకార బ్యాంకుల నుంచి ఆ సంఘాలకు లభిస్తున్న ధనసహాయాల వివరాలుకూడ ఆ ప్రశ్నావళిలో కోరబడ్డాయి.

ఈ ప్రశ్నావళికి జులై 10వ తేదీలోగా జవాబులను పంపాలని రాష్ట్ర ప్రభుత్వాలను కోరడమయినది

నేటి ధరలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్ ఉస్మాన్‌గంజ్ హైదరాబాద్, ఫోన్ 4412.

హైదరాబాద్, జులై 8

పల్లా ఒక్కంటికి	120 శేర్లు
దొడ్డుబియ్యం	59-0-0 61-0-0
సెంబర్లు కొ॥	62-0-0 68-8-0
సాంబర్లు పా॥	74-0-0 75-0-0
కొత్తసాంబార్లు	68-0-0 78-8-0
సూకలు	88-0-0 45-0-0
వరంగల్ సాం॥ పా॥	78-0-0 80-0-0
కందులుపెద్దవి కొ॥	68-0-0 66-0-0
కందులుచిన్నవి కొ॥	50-0-0 54-0-0
నువులు	55-0-0 56-0-0
సెనగలు కొ॥	46-0-0 47-0-0
తెల్లం	60-0-0 70-0-0
పెసళ్ళు కొ॥	60-0-0 67-0-0
తెల్లజొన్నలు	46-0-0 47-8-0
పచ్చజొన్నలు	88-0-0 40-0-0
మిరపకాయలు	220-0-0 251-0-0
పసుపు	76-0-0 88-0-0
పుల్లిగడ్డ కొ॥	15-0-0 19-0-0
చింతపండు కొ॥	140-0-0 160-0-0
నల్లపులవలు	40-0-0
తెల్లపులవలు	100-0-0 115-0-0
పెద్ద కందిపప్పు	88-0-0 92-0-0
చిన్న కందిపప్పు	80-0-0 84-0-0
సెనగపప్పు	55-8-0 57-8-0
పెసరపప్పు	85-0-0 88-0-0
నువుపప్పు	74-0-0 75-0-0
లంకపిండి	68-0-0 69-0-0
12 శేర్ల మణుగు	
అల్లం	16-0-0 17-0-0
యెల్లిగడ్డ	8-0-0 9-0-0
వల్కునూనె	18-18-0

16 వ సంయుక్త వారము
5-7-59 ఆదివారంనాడు జరుగు సంయుక్త శతదినోత్సవమునకు విచ్చేస్తున్న నటీనటులు:
నాగేశ్వరరావు, గుమ్మడి, రేలంగి, రమణారెడ్డి, ఆర్. నాగేశ్వరరావు, జమున, గిరిజ
ఆరోజు రెండు థియేటర్ల లోను మ్యాటినీ మరియు మొదటి ఆటలకు విరామ సమయాల్లో ప్రేక్షకులకు పరిచయము చేయబడును.
ప్రసాద్ ఆర్టు పిక్చర్స్ వారి
* ఇల్లరికం *



నాగేశ్వరరావు, జమున, రేలంగి, గుమ్మడి, రమణారెడ్డి, సి ఎస్.ఆర్, గిరిజ.
కమల్ & రాజేశ్వర్
హైదరాబాద్. సికింద్రాబాద్.
నేడు 3 ఆటలు :- 3-15. 6-00 మరియు 9-30.
రేపు కమల్ టాకీసులో సంయుక్త శత దినోత్సవము జరుగును.
మరియు రాజరాజేశ్వరి - వరంగల్.
(Nima) నవయుగ రిలీజ్.

కమ్యూనిస్టు తీర్మానము ఆధారరహితము

శ్రీ ధేబర్ విమర్శ

న్యూఢిల్లీ, జులై 3

కేంద్ర కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు సభ్యుడు శ్రీ యు. ఎన్. ధేబర్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యవర్గం చేసిన తీర్మానం ఆధార రహితమని ఖండించారు.

కేరళలో జరుగుచున్న ఉద్యమము ప్రదేశ కాంగ్రెసు కేంద్రం జోక్యం చేసుకుంటుందని ధేబర్ మొదలగు నాయకుల హామీని ఆధారంగా చేసుకొనిప్రారంభించబడిందనికమ్యూనిస్టు పార్టీ ఆరోపించింది.

ఈవారములో కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యవర్గము త్రివేంద్రములో తీర్మానము చేస్తూ "కాంగ్రెసు నాయకులు ఇచ్చిన హామీలను పురస్కరించుకొని కేరళ ప్రదేశ్ కాంగ్రెసు పికెటింగ్ ఉద్యమాన్ని ఉద్ధృతంగా సాగిస్తామని, పరిస్థితులు విషమిస్తే మంత్రివర్గాన్ని రద్దు చేస్తామని కేంద్ర కాంగ్రెసు నాయకులు ప్రకటించినట్లుగా స్పష్టమౌతున్నది" అని పేర్కొన్నది- దీన్ని ఖండిస్తూ శ్రీ ధేబర్ ఇలా అన్నారు: కేంద్ర కమ్యూనిస్టు తీర్మానాన్ని చూచాను- అందులో ప్రత్యేకంగా నా పేరునుఉదాహరించడంగూడ చూచాను-

కాంగ్రెసు అగ్రనాయకులు పత్యక్షముగా ప్రోత్సాహమివ్వకపోతే మత సంస్థలు, ఓడిపోయిన పార్టీలు ప్రస్తుత పరిస్థితిని ఇంతఉద్ధృతస్థితికి తీసుకురాకపోయేవారనికమ్యూనిస్టుపార్టీపేర్కొన్నది- ఈ సందర్భములోనే కేరళ ప్రదేశ్ కాంగ్రెసు, కేంద్ర కాంగ్రెసుల మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలను పెలిగ్రాములనుగూడ కమ్యూనిస్టు పార్టీ అప్రార్థము చేసుకున్నది. ఇంతకు ముందు ఏర్పడిన అపోహలను వెంటనే తొలగించాం- ప్రస్తుతం పికెటింగ్‌ను ఉద్ధృతంచేయవలసిందిగానేను మరికొందరు కాంగ్రెసు అగ్రనాయకులు ప్రదేశ్ కాంగ్రెస్‌కు ప్రోత్సాహమిచ్చినట్లుగా ఆరోపించారు- కనుక కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గము ఆరోపణలుఆధారరహితంగాఉన్నాయి ఆ ఆరోపణలలో సత్యములేదు.

కేరళ ప్రభుత్వంపట్లనిరసన

పంజాబ్‌లోని దద్రిలో జులై 2 వ తేదీన జాతీయ యువజన కాంగ్రెసు శాఖ కాంగ్రెసుఅధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధి అధ్యక్షతన సమావేశమయి కేరళకమ్యూనిస్టు మంత్రివర్గం వెంటనే రాజీనామాఇవ్వాలన్న ప్రజల తీర్మానాన్ని బలపరచారు-

యువజన ఉద్యమాన్ని తుడిచిపెట్టటానికి కేరళ ప్రభుత్వము తీసుకుంటున్నచర్యలనుగమనించటానికి ఇద్దరు టుతినిధులను కేరళకు పంపుటకు యీ వ్రిన్సిలు నిశ్చయించింది-

పోలాపూరు పురపాలక సంఘము కూడా సమావేశమై ఇటీవల కేరళలో జరిగిన పోలీసు కాల్పులను నిరసిస్తూ, భారత అధ్యక్షుడు, ప్రభుత్వ నిర్వహణను వీసుకొని మధ్యంతర ఎన్నికలు జరిపించాలని తీర్మానించారు.

విస్తృతంగా పోలీసు జులుం, లాఠీఛార్జీలు

త్రిచూరులో వివిధ ప్రభుత్వ కార్యాలయాల ముందు విద్యాసంస్థల ముందు పికెటింగు జరిపిసందుకు నిన్న 274 మందిని [వారిలో 215 మంది విద్యార్థులు] పోలీసులు కస్టడీలోకితీసుకొన్నారని అధికారికంగా తెలుస్తున్నది- తదుపరి 180 మంది విద్యార్థులు విడుదల చేయబడ్డారు- పికెటింగుచూడడానికి విశేషంగా వస్తున్న ప్రజా వాహిని పోలీసులు చాలచోట్ల చెదరగొట్టారు- ప్రజాసోషలిస్టునాయకుడు శ్రీ కె-బాలకృష్ణమేనన్‌ను కస్టడీలోనికి తీసుకున్నందుకు నిరసనగా వడక్కన్ దెరీ పట్టణప్రజలు రెండు గంటల హర్తాళ్ జరిపారు-

త్రివేండ్రంలో వివిధ స్థలాలలో లాఠీఛార్జీలు జరుపుట, ప్రజలను చెదరగొట్టుట జరుగుచున్నది- పోలీసులుజరిపిన లాఠీఛార్జీలలో తంబనూరులో 18 మందికి గాయాలుతగిలాయనీ, మానాకుడ్‌లో ఒక్కడికి గాయము తగిలిందనీ పోలీసులే చెప్పుతున్నారు- విమోచన సమర సమితివారి లెక్కలనుబట్టి చాల మందికి గాయాలు తగిలాయనీ వాస్తవమయిన సంఖ్యను తేల్చుట కష్టమనీ తెలుస్తుంది-

ప్రభుత్వము కర్కశత్వము రహితంగా ప్రజలు ప్రవర్తిస్తున్నందున లాఠీచార్జీలు జరుగుతున్నాయని ప్రకటించింది-

ప్రతిపక్ష నాయకులు లాఠీచార్జీ జరిగిన ప్రదేశాల్ని పరిశీలించి, పోలీసులు విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్నారనీ, దుష్టపరిపాలనకు ఇది చిహ్నమనీ ప్రకటిస్తున్నారు-

శాంతియుతమైన సమావేశాలలో లాఠీచార్జీ చేస్తున్నారని పట్టం తాను పిళ్ళై అన్నారు-

---

చిమ్మపూడిలో అసాంఘిక చర్యలు

[స్వ-వి]

ఖమ్మం, జులై 3

ఖమ్మం తాలూకా చిమ్మపూడి గ్రామంలో స్థానిక కమ్యూనిస్టులు కొందరు ఆదేగ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు శ్రీయుతులుకొణతంవీరయ్య, యెర్ర ముత్తయ్యగార్ల మోటబావి తాగండ్లు, నీరుకార్లు, చెవులు వగైరాలన్నీ ఊడబెరికి ఉపయోగంలో లేకుండా చేశారు.

అనంతరం రాత్రి శ్రీకొణతం వీరయ్య ధాన్యం గుమ్మిని పగులగొట్టి సుమారు అయిదు బస్తాల వరిధాన్యం దొంగిలించబడింది- ఈ ధాన్యంకూడా వైవారి అండదండలవల్లనే జరిగినట్లు భావించబడుతున్నది-

ఇటీవల ఈ గ్రామంలో చుట్టుప్రక్కల గ్రామాల్లో కాంగ్రెస్ కార్యకర్తలను సమీకరించి వారికి సభ్యత్వాలిప్పించి జాతీయనిర్మాణ కార్యరంగములో మాతృసంస్థ యైన కాంగ్రెసు ద్వారా కృషి చేయాలని ముందుకు నిలిచినడిపిస్తూన్న శ్రీకొణతరయ్యపీం తడితర కార్యకర్తల కృషి కొనసాగనీయకుండా విచ్ఛిత్తిచేయడానికిఅనేక రకాల ప్రయత్నాలు సాగిస్తూ ఆపందరృంగా వైఅఘాయిత్యానికి పాల్పడ్డారని భావించబడుతూన్నది-

.....

అంతర్రాష్ట్రీయ నీటి తగాదాలు

ప్రభుత్వంచే నియమావళి తయారీ

న్యూఢిల్లీ, జులై 3

అంతర్రాష్ట్రీయ నీటి తగాదాలను పరిష్కరించేందుకు భారతప్రభుత్వము ఒక నియమావళి రూపొందించింది. రెండురాష్ట్రాలమధ్యగానీ అంతకంటే యెక్కువ రాష్ట్రాలమధ్యగానీ నీటి తగాదాకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులను ఎలా పరిష్కరించాలో తీర్పరి సంఘాని ఉద్యోగులను యే పద్ధతిలో నియమించాలో వివరాలు యిందులో ఉన్నాయి. ఇది త్వరలోనే గెజెటులో ప్రకటింపబడుతుంది.

రెండుగానీ, అంతకంటే ఎక్కువ రాష్ట్రాలమధ్యగానీ తగాదావచ్చినపుడు సుప్రీమ్‌కోర్టులో పని చేస్తున్న న్యాయమూర్తిగానీ లేదా రిటయిరయిన న్యాయమూర్తిని గాని లేదా హైకోర్టులో పనిచేస్తున్న న్యాయమూర్తినిగాని ఏకసభ్య తీర్పరి సంఘముగా భారత ప్రధాన న్యాయమూర్తి నియమించవచ్చునని ఈ చట్టంలో ఉంది-

ఏదయినా నీటి తగాదాను తీర్పుకోసం తీర్పరిసంఘానికి పంపాలని కోరినపక్షంలో ఆరాష్ట్ర ప్రభుత్వము ఆ తగాదా వివరాలనిస్తూ న్యూఢిల్లీలోని భారత ప్రభుత్వ ఇరిగేషన్, విద్యుత్ శాఖ కార్యదర్శికి లేఖవ్రాయాలని ఈ నియమావళి నిర్దేశిస్తున్నది-

ఈ తీర్పరి సంఘానికి అధ్యక్షులు ఇతరసభ్యులు మున్నగువారికి కార్యాలయానికి అయ్యే నిర్వహణ సంబంధమైన ఖర్చుఅంతా మొదట్లో కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది. కాని ఆ తరువాత తీర్పరిసంఘం నిర్ణయాలనుబట్టి ఆఖర్చును రాబట్టగలుగుతారు.

పాఠశాలలకు ఆట స్థలాల యేర్పాటు

రాష్ట్రాలకు భారత ప్రభుత్వం సూచనలు

న్యూఢిల్లీ, జులై 3

పాఠశాలలకు కావలసిన ఆట స్థలాలను యేర్పాటు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వాలు తగుచర్య తీసుకోవాలని కేంద్ర విద్యామంత్రిత్వశాఖవారు తెలిపారు. వీరు అన్ని విద్యాశాఖ కార్యదర్శులకు తెలిపిన ఉత్తరంలో క్రీడా రంగాల సంరక్షణ విషయంలో తగు కృషి సల్పడానికి కొన్నసంఘాలేర్పాటు చేయాలన్నారు. ఈ సంఘాలలో మునిసిపల్, స్థానికసంస్థలు, నగరప్రణాళికా, విద్యాశాఖాధికారులు అందరూ కూడా పాల్గొనాలి- వీరుఅవసరమైతే క్రీడా రంగాలకు వేవేగంగా కావలసిన అదనపు స్థలాలు మొదలయినవి యిస్తారు.

జరిగిపోయిన 10 ఏళ్ళలోను యీ విషయంలో పరిష్కారిపూర్తిగాదిగవాసిల్లిపోయిందని భారతప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాల్ని హెచ్చరించింది, విద్యావిషయంలో అంటే కాలేజీలు, స్కూళ్లు స్థాపించడంలోనేమి, విద్యార్థులసంఖ్యలోనేమి చక్కని అభివృద్ధికనిపిస్తున్నదనీ, కాని వాటికతగినంతక్రీడారంగం సౌకర్యాలు పెరగలేదనీ, అన్నారు- నిజం చెప్పాలంటే నాలుగు బళ్ళకూ, కాలేజీలకూ చేర్చి ఒకఆటస్థలం ఉంచాలన్నది కూడా సంశయమే. ఆటస్థలం కోసం పాఠశాలలు పెట్టుకొనే దరఖాస్తులను 1959ఆగస్టు 15వ తేదీలోగా అందజేయవలసిందని రాష్ట్రప్రభుత్వాలను కోరడం జరిగింది- ఇలా క్రీడా రంగాలులేని పాఠశాలలకు 1959-60 లో మొత్తం 10 లక్షల రూపాయలు యిస్తారని అంటున్నారు- మిగతా డబ్బు ఆయావిద్యాసంస్థలు రాష్ట్రప్రభుత్వాలు కలిసి భరించుకోవాలి.

తాలూకా గ్రంథాలయ కార్యకర్తల సమావేశం

మర్కల్, జులై 3

ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘ అనుమతితో మఖ్తల్ తాలూకా గ్రంథాలయ కార్యకర్తల సమావేశం జులై 12ఆదివారం ఉదయం మరికల్లు మనోహర గ్రంథాలయ ఆధ్వర్యంలో జరుపుటకై నిశ్చయించబడినది. ఈ సమావేశములో గ్రంథాలయోద్యమ నిర్వహణకై సాధారణ ప్రణాళికను సిద్ధపరచి ఆమోదించబడును- తాలూకా సంఘమునకు ఎన్నికలు జరుగును.

నెలాఖరులోగా కేంద్ర పేకమీషన్ నివేదిక

రైల్వేబోర్డు ప్రతినిధిగా శ్రీఅరోరా కోఆప్షన్

న్యూఢిల్లీ, జులై 3

భారత రైల్వేల సీనియర్ ఉద్యోగి ఒకరు రైల్వే ఉద్యోగుల జీతభత్యాల విషయమై సలహాలు యివ్వడానికి 2 వ పేకమీషన్‌కుసలహాదారుడుగాకోఆప్టు చేసుకోబడినారు.

ప్రస్తుతము రూపొందించబడుతున్న కమీషన్ నివేదిక యీనెలాఖరులోగా ప్రభుత్వానికి సమర్పించబడుతుంది.

మొత్తం కేంద్ర ప్రభుత్వోద్యోగులలో రైల్వేవారు మూడింట రెండు వంతులున్న దృష్ట్యా యీచివరిదళలో సలహాదారుని కోఆప్ట్ చేసుకోవడం అవసరమని భావించబడుతున్నది. రైల్వే బోర్డు ప్రతినిధి ఎవరూయిప్పటివరకూ కమీషన్ పనిలో పాల్గొనలేదు. అవిధంగా కోఆప్టుచేసుకోబడిన ఆఫీసర్ కొన్ని వారాలప్రతింవరకూ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్‌గా పనిచేసిన శ్రీ అరోరా.

మొదటి పే కమీషన్‌లో రైల్వే బోర్డు సభ్యుడు పూర్తి కాల సభ్యుడుగా మొదటినుండే ఉన్నాడు.

రెండో పేకమీషన్ 1957 ఆగస్టులో సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ బచ్చు జగన్నాథదాస్ అధ్యక్షుడుగా ఏర్పాటు చేయబడింది. శ్రీమతి మరకతం చంద్రశేఖర్, ప్రొ॥ ఎన్. కె. సిద్ధాంత, శ్రీ ఎం. ఎల్. దంటాలా, శ్రీ వి. బి. గాంధీ, శ్రీ ఎల్. పి. సింగ్ (కార్యదర్శి) సభ్యులు.

....—

విద్యుచ్ఛక్తి పనులు

హైదరాబాదు, జులై 3

1956 భారత విద్యుచ్ఛక్తి నియమావళి యొక్క 45వ నిబంధన1958 ఆంధ్ర ప్రదేశ్ ఎలక్ట్రికల్ సర్వేయర్లు, ఎలక్ట్రీషియన్‌లు లేక వైర్మెన్ కంట్రాక్టర్ల లైసెన్సింగ్ నియమావళి ఆంధ్ర ప్రదేశ్‌లోని ఆంధ్ర ప్రాంతంలో 1959 జులై 1వ తేదీనుంచి అమలులోనికి వచ్చినది- పై నియమావళి ననుసరించి విద్యుచ్ఛక్తి బిగింపు మొదలగుపనులను లైసెన్సు పొందిన ఎలక్ట్రికల్ కంట్రాక్టర్లు తప్ప ఇతరులు చేయరాదని తెలుప బడుచున్నది.

సాయుధదళాల వార్తలు

న్యూఢిల్లీ, జులై 3

జబల్‌పూర్‌లోని గన్ కాలేజి ఫ్యాక్టరీలో మొట్టమొదటి దేశవాళీ టక్కు తయారు కావడం ఒక విశేషం ఈ ఫ్యాక్టరీ దేశంలో అతి ప్రాచీనమైన ఆర్డినాన్సు ఫ్యాక్టరీలలో ఒకటి. పోయిన వారం ప్రధాని యింధన ఇంజను ట్రక్కుల ఉత్పత్తి పథకానికి ప్రారంభోత్సవం చేశారు. రక్షణదళం స్వయం పోషకం కావడానికి యీ పథకం తోడ్పడుతుంది. ఈ టక్కులలో నూరింట 80 పాళ్ళు స్వదేశీ భాగాలే వాడారు. ఇంకో ఐదేళ్ళకు 90 పాళ్లు స్వదేశీభాగాలతోనే ముడి తయారు కాగలవు.

జబల్‌పూర్‌లోని యీ ఫ్యాక్టరీలో మిక్కిలి నేర్పరులయిన పనివారుఅన్ని శాఖలలోనూ ఉన్నారు 1881 లో యీఫ్యాక్టరీని గన్ కాలేజీలు తయారు చేయడానికి స్థాపించారు. 1936 లో గన్ కాలేజీలో, రవాణా బండ్లు వీరు తయారు చేయడం పారంభించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత యీ ఫ్యాక్టరీలో, వ్యవసాయ సామాన్లు, రోడ్డు రోలర్లు. జవుళిమిల్లుల భాగాలు మొదలయినవన్నీ కూడా తయారు చేయడం ప్రారంభించారు.

... ...

ఇటీవల జాతీయ సైనిక విద్యార్థి దళం డైరెక్టరు నిర్ణయం ప్రకారము దేశంలోని నాలుగు కేంద్రాలలో సీనియరువిభాగం సైనిక విద్యార్థులకోసం శిబిరాల్ని ఏర్పాటు చేస్తారు. ఈసంవత్సరంలో మొదటిసారిగా 15 దినాలు జరిగే యీ శాంపుల్ని ఉదకమండలం డార్జిలింగు, గుల్మార్గు, మసాలిలలో ఏర్పాటు చేస్తారు. సైనిక విద్యార్థుల్లో ధైర్య సాహసాలను పురికొల్పాలని కొండప్రాంతాలలో పాదయాత్రల్ని ఏర్పాటు చేసి, వారు బాహ్య ప్రపంచములో ఏ లా జీవించాల్సిందీ కూడా తెలుసుకొనేట్లుచేయాలనుకున్నారు.

అప్పుడే ఉదకమండలం, డార్జిలింగు శిబిరాలు ప్రారంభించారు. జూన్ నెల మధ్యప్రాంతంలో గుల్‌మార్గు, మసాలి శిబిరాలు ప్రారంభిస్తారు. ఈ శాంపుల వల్ల కాడెట్లు శారీరకంగా మానసికంగా బలపరచడమే కాక, ధైర్య సాహసాల్ని కార్యదీక్షను కూడా అలవరచుకుంటారు.

జూన్ మూడవ తేదినుండి డెహ్రాడూన్‌లోనూ, 22 వ తేదీనుండి బెంగుళూరులోనూ రెండు అఖిల భారత వేనవి శిబిరాల్ని ప్రారంభించారు. ఇవి 15 రోజుల పాటు నిర్వహించబడతాయి. వీటిలో సీనియరు శాఖలోని బాల,బాలిక సైనిక విద్యార్థులు పాల్గొంటున్నారు.

ఈశిక్షణ, ఇజ్రేల్ సరిహద్దుల్లో శాంతిరక్షణ కార్యక్రమంలో యునైటెడ్ నేషన్సు అత్యవసర సైన్యంతో ఒక ఏడాదిపాటు పని చేసిన భారత ఆర్డినాన్సు శిబిర సభ్యులు యీ నెల మొదటివారంలో స్వదేశానికి బయలు దేరారు. మీరు శాప్టెన్ జె. ఎస్. సైగల్, నాయకత్వం క్రింద కెనడా ఆర్డినాన్సు దళంతోపాటు పనిచేశారు. వీరికి విడ్కోలిచ్చే సమయంలో, యునైటెడ్ నేషన్సు అత్యవసరదళం కమాండర్, లెఫ్టినెంట్ జనరల్ ఇ-ఎల్-ఎం- బర్న్స్ మీరున్న యీ ఒక్క సంవత్సరంలో మీమీ కార్యాల్ని దీక్షతో సంతృప్తికరంగా చేశారు ఆర్డినాన్సు డిపో మన్ననల్ని పొందిందంటే అది చాలవరకు మీవల్లేనని అన్నారు.

రక్షణ మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసిన వివిధ భాషా పాఠశాలను జులైలో తెరుస్తారు, అరబ్బీ, బర్మా టైనా, ఫ్రెంచి, పర్షియన్, రష్యన్, టిబెట్టు, జపాను భాషల్లో ఉన్నతతర గతి శిక్షణ యిస్తారు. రెండు భాగాలుగా విభజించి, మొదటిది ఒక్క సంవత్సర కాలం, రెండవది తర్వాత ఆరుమాసాల కాలం పుండేటట్లు చేస్తారు. వారానికి మూడు మార్లు ఆఫీసు అయిన తర్వాత, ప్రొద్దుటి పూట సాయంత్రం పూట తరగతులుంటాయి.

ఈ పాఠశాల 1949 వ సంవత్సరం నుండి ఏటా సుమారు 250 విద్యార్థుల్ని పై భాషల్లో తర్ఫీదు చేస్తోంది. ఇందులో రెండురకాల విద్యార్థులున్నారు. మంత్రిత్వ శాఖలు ఏదైనా ఒక భాషలో తర్ఫీదు యివ్వమని పంపినవారు, తక్కిన వారు మొదటి వారికి ఆయా మంత్రిత్వ శాఖలు జీతాలు కట్టారు తక్కినవారు ప్రతి నెల ముందుగా జీతం కట్టాలి. ప్రాథమిక, ఉన్నత, దుబాసీ అని అంచెలవారీగా భాషా బోధనకు మూడు ప్రమాణాలు నిర్ణయించారు.

వెండిబంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం

సిద్దంబర్ బజార్,	ఫోన్ నెం	-489
హైదరాబాదు,	జులై 3	
బంగారం		118-75
ఆభరణ చీపులు		119-25
నవరసు		79-00
వెండి 100 తు.		198-0
చిల్లర తు 1		1.97

'ధర్మదాత' శ్రీతంగిరాల వీరరాఘవయ్య

షష్టిపూర్తిసన్మానములో గౌరవ బిరుద ప్రదానం

అవనిగడ్డ, జులై 3

"ఆంధ్రదేశములో ప్రజా సంస్థలకు అనేకవిధముల తోడ్పడి పోషించుచున్న "భీమారేపల్లి" శ్రీ తంగిరాల వీరరాఘవయ్య షష్టిపూర్తి పండగ్గ ముల్లో ఆంధ్రప్రదేశ్ న్యాయశాఖా మంత్రి శ్రీగంధి వెంకటరెడ్డినాయుడు గారి అధ్యక్షతను మొన్న అవనిగడ్డలో జరిగిన సన్మానసభలో "ధర్మదాత" బిరుదు యివ్వబడింది-

మంత్రి శ్రీ గంధి వెంకటరెడ్డి నాయుడు సర్వాపురంనుంచి మొన్న అవనిగడ్డవచ్చినారు. వారికిసుస్వాగతం ఇవ్వబడింది- శ్రీ తంగిరాల వీరరాఘవయ్య పళువుల ఆసుపత్రి పెట్టుటకు 15వేలు ఖరీదుగల భవనాన్ని ప్రభుత్వానికియిచ్చారు-అభవనానికి మంత్రి శ్రీ రెడ్డినాయుడు ప్రారంభోత్సవము చేశారు. పార్లమెంటు సభ్యులు శ్రీ మండలి వెంకటకృష్ణారావు, జిల్లా వెటరినరీ ఆఫీసరు శ్రీ మల్లాది కామేశ్వరరావు ఉపన్యసించారు. తరువాత మంత్రి శ్రీ రెడ్డినాయుడు "శ్రీ తంగిరాల వీరరాఘవయ్య యస్-జి-జి-వోహోం"కు ప్రారంభోత్సవంచేశారు- శ్రీ మండలి వెంకటకృష్ణా రావు అధ్యక్షతవహించారు-

సాయంత్రము 60 జతల యెడ్లు, ఏనుగు అంబారీపై శ్రీతంగిరాల వీరరాఘవయ్య దంపతులను బహ్మాండముగా మేళ తాళములతో ఊరేగించారు-

తరువాత జరిగిన సభలో న్యాయశాఖామంత్రి శ్రీ గ్రంధి వెంకటరెడ్డి నాయుడుగారి అధ్యక్షతను శ్రీ రాఘవయ్యకు సన్మానము జరిగింది- దివిసీమ ప్రజలతరఫున, సన్మాన సంఘము తరఫున పార్లమెంటు సభ్యులు శ్రీ మండలి వెంకట కృష్ణారావు శ్రీరాఘవయ్య వితరణశీలమును అభినందించి "ధర్మదాత" అను బిరుదమును ప్రతిపాదించారు. దంపతులకు నూతన వస్త్రములను బహూకరించినారు-

షష్టిపూర్తి సన్మానసంఘం. పంచాయతీ అధ్యక్షులు, మండల కాంగ్రెసు అధ్యక్షులు,దివి తాలూకా కాంగ్రెస్ సంఘం, దివి సీమసోషల్ సర్వీసులీగు, ఎన్.జి.వో- సంఘం, మహిళామండలి మొదలగు యిరువది సంస్థలవారు స్వాగత పత్రములు, చాలామందిపండితులు ప్రశంసాపద్యములుచదివినారు మంత్రి శ్రీగ్రంధివెంకటరెడ్డినాయుడు మాట్లాడుతూ విజయవాడ, బందరు, అవనిగడ్డ ప్రాంతాలలో శ్రీరాఘవయ్య చేసిన దానధర్మములు, పోషించుచున్న ధర్మ సంస్థలు చిరస్థాయిగ వర్ధిల్లాలని కోరారు.

"కృష్ణా ప్రవంతి" అను పుస్తకమును శ్రీ దివి నరసింహాచార్యులు కానుకగాయిచ్చారు. పలువురుపెద్దలు పంపేశాలు పంపారు.

శ్రీరాఘవయ్య జవాబిస్తూ తను సంపాదించిన ధనము ప్రజల ధనమని అనుకొంటానని, ప్రజలదగ్గర భీమా చేయించుట ద్వారా వచ్చిన యీధనమును ప్రజోపయోగనిమిత్తము తిరిగి ఖర్చుపెట్టాలని తన ఆశయమని చెప్పారు. జన్మస్థానములో యింత గొప్పగా సన్మానించినందులకు సంతోషమును వెలిబుచ్చుతూ కృతజ్ఞతను తెలిపారు.

దివి తాలూకా తహశీలుదారు శ్రీ శ్రీరాములు నాయుడుగారు అభివందనములు చెప్పారు. శ్రీ రాజశేఖర స్వామివారి ఆలయములో శ్రీరాఘవయ్య నవగహ ప్రతిష్ఠాపన చేస్తున్నారు. భక్త సమాజమువారు హరికథలు,పాటకచ్చేరీలు పెట్టుచున్నారు- పేదలకు అన్నదానము విరివిగాచేయబడినది.

—...

ప్రత్యేక విదర్భ రాష్ట్రం

మరాట్వాడాకు అక్కరలేదని స్వామీజీ ప్రకటన

బోరంగాబాద్, జులై 3

మాజీ హైదరాబాద్ స్టేటు కాంగ్రెసుఅధ్యక్షుడు మరాట్వాడానాయకుడు అగు స్వామీ రామానందతీర్థ [ఎం. పి-] యీవేళ విలేఖరులతో మాట్లాడుతూ మరాట్వాడా ప్రజలకు ప్రత్యేక విదర్భ రాష్ట్రం అక్కరలేదన్నారు-

శ్రీ విజలాల్ బియానీవాదాన్ని ప్రస్తావించి స్వామీజీ మునుపు ఎన్నడూ రెండు మహారాష్ట్రాలుండాలని మరాట్వాడా ప్రజలనుకోలేదు- ఈనాడు అనుకోరు అని పేర్కొన్నారు.

పశువుల ఆసుపత్రులు

దిగువ ప్రదేశాలలో నాలుగు స్టేషనరీ పశువుల ఆసుపత్రులను తెరవడానికి ప్రభుత్వం ఆమోదం తెలిపినది.

మక్తల్ (మహబూబునగర్ జిల్లా) 2. వాగర్ కర్నూలు, (మహబూబునగర్ జిల్లా) 3. ఆర్మూర్, (నిజామాబాదు జిల్లా), 4. మేడ్చల్ (హైదరాబాదు జిల్లా).

అమెరికా, రష్యా జట్టులకు ట్రాక్ అండ్ ఫీల్డ్ పోటీలు

జులై 18, 19 తేదీలలో ఫిలడెల్ఫియాలో

కింగ్స్‌టన్, (కాలిఫోర్నియా) జులై 3: జులై 18, 19 తేదీలలో ఫిలడెల్ఫియాలో సోవియట్ రష్యా టీముతో ఆడటానికి 89 మంది గల అమెరికన్ టీములో చివరి ఇద్దర్ని ఇక్కడ త్వరలో ఎంచుకుంటారు.

గత వారాంతంలో బౌల్డర్ (కొలరాడో) లో రెండురోజులపాటు జరిగిన పోటీలో తతిమ్మా 87 మందిని నిర్ణయించటం జరిగింది.

బౌల్డర్ పోటీలలో కొన్ని పెద్ద మార్పులు జరిగినవి. జిక్ పలోవార్స్కీ 400 మీటర్ల పరుగులో 1956 ఒలింపిక్ ఛాంపియన్, ప్రపంచరికార్డు స్థాపించినవాడు, గతసంవత్సరం సోవియట్ ఆటగాళ్ళమీద రెండుపార్లు విజయం పొందిన గ్లెన్ డేవిస్‌ను ఓడించాడు. మరొక పెద్దమార్పు 19 సంవత్సరాల ప్రాయపు జైరోల్ బర్న్‌పన్, గత సంవత్సరం 1500 మీటర్ల పరుగులో సోవియట్ ఆటగాళ్ళను ఓడించిన జిమ్ గ్రెలేల్‌ను ఓడించాడు.

1956 ఒలింపిక్ ఛాంపియన్లలో ఈ టీములో ఉన్న మరికొందరు పారీ ఓ బ్రిటాన్ (సాఫ్ పుట్ ఛాంపియన్) ఎల్ ఒయెర్టర్ (డిస్కస్ ఛాంపియన్) హెరాల్డ్ కానోలీ(హామర్‌తో ఛాంపియన్) హార్లీడ్యూమాన్ (హైజంప్).

గతసంవత్సరం మాస్కోలో జరిగిన అమెరికా- సోవియట్ పోటీలలో- పురుషుల పోటీలో అమెరికా నెగ్గింది. స్త్రీలపోటీలో సోవియట్ టీము నెగ్గినది, తర్వాత పోటీలకు ముందు చేసుకున్న ఒప్పందాన్ని రష్యన్లు భగ్నపరచినట్లు తెలిసినది.

అంధులకు పోస్టు స్కూల్ స్కాలర్ షిప్పులు

హైదరాబాద్, జులై 3

భారత ప్రభుత్వం "అంధులకు పోస్టు స్కూల్ ఉపకార వేతనాల బహూకరణకు" సంబంధించిన పథకాల క్రింద ఉన్నతవిద్య లేక సాంకేతిక లేదా వృత్తి శిక్షణ పొందదలచిన 16 సంవత్సరాలకంటె ఎక్కువ వయస్సువున్న అంధులైన విద్యార్థులనుంచి దరఖాస్తులు కోరినది. ఈ పథకం కేంద్ర ప్రభుత్వానికి చెందినది. ఈ విషయంలో పూర్తి వివరాలనూ, దరఖాస్తు ఫారాలను కొత్త ఢిల్లీలోని భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ-ఎస్. డి. ఇ-శాఖ కార్యదర్శినుంచి పొందవచ్చు.దరఖాస్తులు పై మంత్రిత్వ శాఖకు 1959 జులై 15 వ తేదీ నాటికి చేరవలెను.

.....

కార్మిక మంత్రి పర్యటన

స్థానిక పరిపాలన, కార్మిక శాఖ మంత్రి శ్రీ డి. సంజీవయ్య 1959 జులై 8 వ తేదీ ఉ. 7.30 గంటలకు నల్గొండ జిల్లా భువనగిరికి బయలు దేరుతారు. ఆదేరోజు రాత్రి 10 గంటకు హైదరాబాదుకు తిరిగి వస్తారు.

పరచి- శ్రీ మొత్తంమీద "విజయా"ను తమవిగా చేసుకోటానికి అన్ని స్కోరులను కలిపివేశారు. ఈ పోటీలు జరిగిపోయిన మూడు మాసాలకు ఇజ్రేస్తియా పత్రిక దేశీయులకోసం ప్రచురించిన ఒక ప్రకటనలో, సోవియట్ పురుషులజట్టు గెలుపుకోసం స్త్రీలజట్టు గెలుచుకున్న పాయింట్లకలుపుకొన్నారనీ, ఇది కేవలం భ్రమ అని ఖచ్చితంగా చెప్పింది. పురుషుల జట్టు ఈయేడు ఇంకా బాగా కృషి చేయవలసివున్నదని ఆ ప్రభుత్వపత్రిక సూచించింది.

కడపటివార్తలు

నెహ్రూ- మెంజీస్ చర్చలు

న్యూఢిల్లీ, జులై 3: ఆస్ట్రేలియా ప్రధాని రాబర్ట్ మెంజీస్, ప్రధాని నెహ్రూ నేడు కలుసుకొని 75 నిమిషాలపాటు అంతర్జాతీయ పరిస్థితిపై చర్చలు జరిపారు. నేటి రాత్రి నెహ్రూ మెంజీస్‌కు విందు చేశారు. రేపు, ఎల్లుండి కూడ చర్చలు జరిగిన తరువాత మెంజీస్ స్వదేశానికి బయలు దేరుతారు. (ఆయన ఢిల్లీ రాకకు సంబంధించిన వార్త 2 వ పేజీలో)

సోవియట్ కొత్త రాయబారి

సోవియట్ కొత్త రాయబారిఇవాన్ అలెగ్జాండ్రోవిచ్ లెనికిన్టోవ్ రాష్ట్రపతి భవనంలో జరిగిన ప్రత్యేకోత్సవములో డా॥ రాజేంద్రప్రసాద్‌కు తన పదవికి సంబంధించిన ధృవపత్రాల్ని సమర్పించారు-

—...

జైలులో అగ్నిప్రమాదం

16 గురి దుర్మరణం

హెల్సింకీ, (పశ్చిమ ఫిన్లండ్), జులై 3

గత అర్ధరాత్రి స్థానిక జైలులోని దారుకర్మాగారములో అగ్నిప్రమాదం సంభవించిన కారణంగా శిక్ష అనుభవిస్తున్న 16 గురు ఖయిదీలు అగదులలోనే సజీవదహనమైపోయారు.

ఒకవిచ్చి ఖయిదీ అగ్ని ప్రమాదానికి కారకుడని పోలీసులు అనుమానిస్తున్నారు- వార్డర్లువచ్చి సెల్లుల తాళాలు తీసేలోపలే చాలాగదులకునిప్పు అంటుకొంది. దాదాపు 50 మంది తప్పించుకోగలిగారు. కాని వారిలో చాలామందికి గాయాలు తగిలాయి- మరో తొమ్మిది మందిని అసుపత్రికి చేర్చారు,

ఈగొడవలో పారిపోవడానికి యే ఖయిదీగాని ప్రయత్నించలేదట.

ప్రకటన

ఇందుమూలమున సమస్త జనులకు తెలియచేయునదే మనగా ఇదివరకు పొత్తులనాతమ్ముడగు ఈతాపు వేంకటేశంతో కలిసి వ్యవహారము చేయుచుంటిని కాని ఇకముందు ఎవరి వ్యవహారము వారే జరుపుకొనగలము నేటి నుండి నాకు నా తమ్మునికి వ్యవహారములోపల ఏలాటి సంబంధము లేదు కావున తెలియపర్చనైనది.

ఇట్లు

ఈతాపు నర్సింలు

వల్లు మల్లయ్య

గల్బలగూడ, హైదరాబాదు

ప్రకటన

జమిస్తాపురాలో నెంబర్లు 1-6-566 నుండి 67 వరకుగల మట్టిలను దిగువవారికి అమ్ముటకుగాను శ్రీ నసిరొద్దీన్ వల్ద ఫతెమహ్మద్ తరఫున శ్రీ సయ్యద్ అబ